




# విజయభాను








విశాఖపట్నం, మంగళవారం 10-07-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 285 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## 'కత్తి' పై వేటు

- ఆర్నెల్లు నగర బహిష్కరణ
- అనుమతి లేకుండా నగరానికి వస్తే మూడేళ్లు జైలుశిక్ష
- ఇతరుల మనోభావాలు దెబ్బతీస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- తెలంగాణ డీజీపీ మహేందర్‌రెడ్డి



హైదరాబాద్: వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కత్తి మహేశ్‌పై ఆర్నెల్ల పాటు నగర బహిష్కరణ విధించినట్లు తెలంగాణ డీజీపీ మహేందర్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కత్తి

తరువాయి 2లో..

నిర్భయ కేసులో దోషులకు

## ఉరి పడాల్సిందే

- యావజ్జీవ శిక్షగా మార్చాలని దోషుల విన్నపం
- దోషులకు శిక్ష తగ్గించే ప్రసక్తే లేదు
- 2012న జరిగిన నిర్భయ కేసు
- రివ్యూ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు




దిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్లీ నిర్భయ అత్యాచారం, హత్య ఘటనలో దోషులకు శిక్ష తగ్గించే ప్రసక్తే లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ సందర్భంగా ఈ కేసులో మరణ శిక్ష పడ్డ ముగ్గురు ముద్దాయిలు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. వారికి ఉరిశిక్షే సరైనదని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

2012 డిసెంబరు 16న దక్షిణ దిల్లీ ప్రాంతంలో తోటి విద్యార్థితో కలిసి వెళ్తున్న ఓ పారామెడికల్ విద్యార్థిపై ఆరుగురు వ్యక్తులు దారుణంగా అత్యాచారానికి పాల్పడిన ఘటన

తరువాయి 2లో..

స్వామి పరిపూర్ణానంద

## హౌస్ అరెస్ట్



ధర్మాగ్రహ యాత్రకు
ముందు ఓకే.. తర్వాత నో.. నో.. నో..

హైదరాబాద్: శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శ్రీపీఠం అధిపతి పరిపూర్ణానంద స్వామి చేపట్టిన ధర్మాగ్రహ యాత్రకు హైదరాబాద్ పోలీసులు అనుమతి నిరాకరించారు. జూబ్లీహిల్స్ లోని నివాసంలో ఆయన్ని గృహ నిర్బంధం చేశారు. సోమవారం ఉదయమే ఆయన నివాసానికి చేరుకున్న పోలీసులు...

తరువాయి 2లో..



వనరుల సమర్థ వినియోగంతోనే

## మెరుగైన జీవనం

- మౌలిక సదుపాయల కల్పన అత్యంత అవసరం
- సమర్థ నాయకత్వం ద్వారానే ఇది సాధ్యమౌతుంది
- అమరావతి ప్రజా రాజధాని
- సింగపూర్‌లో బాబు రెండో రోజు పర్యటన

సింగపూర్: పట్టణీకరణ-నీరు, పర్యావరణం, ప్రజా రవాణా నిర్వహణ అనే అంశంపై సింగపూర్‌లో జరుగుతున్న ప్రపంచ నగరాల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రసంగం చేశారు. నివాసయోగ్యమైన నగరాల రూపకల్పనలో నీరు, పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడానికి సాంకేతికత, మౌలిక సదుపాయల కల్పన అత్యంత అవసరమని అన్నారు. వనరుల నిర్వహణలో వైజ్ఞానిక, సమాచార సాంకేతికత ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) సాధనాల ద్వారా భూగర్భ,

తరువాయి 2లో..

'అధికారంలోకి రాగానే

## సీపీఎస్‌ను రద్దు చేస్తాం'



రాయవరం (తూర్పుగోదావరి జిల్లా) : అధికారంలోకి రాగానే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేస్తామని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఇళ్ల స్థలంతో పాటు, ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంతో సోమవారం 209వ రోజు ఆయన తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబుపై మండి పడ్డారు. ఎన్నికలకు ఆరు నెలల ముందుగా డ్రామాతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సభనుద్దేశించి జగన్ మాట్లాడుతూ 'నాలుగేళ్ల చంద్రబాబు పాలన అవినీతిమయం, మోసాలతో ముగిసింది. మట్టి, ఇసుకతో సహా అన్నింటిలోను దోపిడీ చేశారు. నీరు-చెట్టు పథకం ద్వారా మట్టిని కూడా దోచేశారు. పేదలను కూడా వదలకుండా దోచుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు. దివంగత నేత వైఎస్సార్ హయంలో మండపేట నియోజక వర్గంలో 14 వేల

తరువాయి 2లో..

## జనసేనకు మద్దతు తెలిపిన చిరు అభిమానులు



హైదరాబాద్: ఒక విత్తు మొక్కగా మారి, చెట్టు కావడానికి ఎన్నో కష్టాలు పడాలి. అందుకు ఎంతో యుద్ధం చేయాలి. ఇప్పుడు జనసేన పార్టీ కూడా అలాంటి యుద్ధమే చేస్తోంది అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. సోమవారం అఖిల భారత చిరంజీవి యువతతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీ బయట వారిది కాదు. చిరంజీవి అభిమానులదే. ఎందుకంటే నేనూ చిరు అభిమానినే కాబట్టి. ఈ పార్టీ కూడా మీదే. నాకు చిరంజీవి ఒక్కడే హీరో. అందుకే పవన్‌కల్యాణ్

తరువాయి 2లో..






## జనసేనది స్వరూపం లేని పార్టీ



విజయనగరం: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై టీడీపీ ఏపీ అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి కళా వెంకట్రావ్ విమర్శల వర్షం కురిపించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయం తెలియనటువంటి వాళ్లు ప్రాంతాలు, మతాలను రెచ్చగొట్టడం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**2019 ఎన్నికల పై పవన్ ధీమా**

సోమవారం విజయనగరంలో మంత్రి కళా వెంకట్రావ్ మీడియాతో మాట్లాడుతూ... పవన్ కల్యాణ్ రాజకీయంగా ఇంకా పరిపక్వత చెందలేదు... పవన్ ఇప్పుడు చేస్తున్న వ్యాఖ్యల కారణంగా రాబోయే తరాలు ఎంత బాధపడతారో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ పార్టీలంటే ప్రాంతాలు, మతాలు, వర్గాలను రెచ్చగొట్టేవి కాదు. ఉత్తరాంధ్రలో వెనుకబాటు

తరువాయి 2లో..




# ప్రతిభావంతులైన విద్యార్థినులకు నగదు అందజేత



విద్యార్థినులకు నగదును పంపిణీ చేస్తున్న సనపల బంగారురాజు

మాధవధార : జివిఎంసి పాఠశాల ఇటివల 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన విదార్ధినీలకు మాధవధార జివిఎంసి పాఠశాల పూర్వ విద్యార్ధుల సంఘం చైర్మన్ సనపల బంగారురాజు సోమవారం నగదును అందజేశారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పూర్వ విద్యార్ధుల అద్వర్యంలో 50 వసంతాలు పూర్తి చేసుకుని 3 రోజుల పాటు స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా హైస్కూలు అభివృద్ధికి కొన్ని హమిలు ప్రకటించారు. స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు మరుగు దొడ్లను కార్పొరేట్ స్థాయిలో నిర్మించడం జరిగింది. మాధవధార హైస్కూల్లో 10వ తరగతి ఆర్.స్వాతి, ఆర్.కౌసల్య, ఎస్.ప్రశాంతిలకు నగదుతో పాటు వ్రాత పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.బ్రహ్మజీ, పూర్వ విద్యార్ధులు సనపల పాండురంగారావు, పేడాడ సత్య నారాయణ, పైడి ప్రతాప్, సనపల అప్పలస్వామి, మూల రాము, ఎస్.అనీల్ కుమార్, ఎస్.శ్రీకాంత్, కెవిఆర్.మూర్తి, ఉపాధ్యా యులు ఎన్.ధనుంజయరావు, శ్యామలరావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వెళ్తూ దారిలో మృతి



భీమునిపట్నం : టిబి వ్యాధి ముదిరి వ్యక్తి ఆసుపత్రికి వెళ్తూ మృతి చెందిన సంఘటన స్థానిక బైపాస్ రోడ్డులో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం రావాడ గ్రామానికి చెందిన పిట్టా తాతారావు గత రెండు రోజుల క్రితం తన గ్రామం నుంచి బయలుదేరి తగరపువలస, బాలాజీ నగర్ లో ఉన్న బంధువుల ఇంటికి వచ్చాడు.

కాగా అతనికి గత కొద్ది కాలం నుంచి టి.బి ఉండడంతో ఉదయం సంగివలస ఎన్నారై ఆసుపత్రికి చికిత్స నిమిత్తం బయలుదేరి బైపాస్ రోడ్డు వద్ద రక్తం కక్కుకొని మృతి చెందినట్లు స్థానికులు చెప్పినట్లు పోలీసులు చెప్పారు. భీమిలి ఎస్. ఐ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కేబుల్ ఆపరేట్ల సమస్యల పరిష్కారానికి కృషి



విజయనగరం : కేబుల్ ఆపరేటర్ల సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువస్తానని శాసన మండలి సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. జిల్లా కేబుల్ ఆపరేటర్స్ యూనియన్ నాయకులు సోమవారం ఎమ్మెల్సీ కోలగట్లను నివాసంలో కలసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేబుల్ రంగంలో కేబుల్ ఆపరేటర్ల ఉపాధి పొందుతూ జీవిస్తున్నారని, కేంద్రం డిజిటల్ ఇండియాలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియ అమలు పరచాలని తెలపడంతో స్వాగతించామని అయితే ఈ ప్రక్రియ కొనసాగడానికి అటు కేంద్ర ప్రభుత్వం నుంచికాని ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని ఎటువంటి మౌళిక వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. కోలగట్లను కలిసిన వారిలో జిల్లా కేబుల్ ఆపరేటర్స్ యూని యన్ అధ్యక్షులు శిరువూరి సీతారామరాజు, ప్రధాన కార్యదర్శి అరసాడ నారాయణరావు, జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన కేబుల్ ఆపరేటర్లు ఉన్నారు.

# ప్రతీ నెలా మొదటి వారంలోనే అంగన్వాడీలకు జీతాలు

## మంత్రికి, ప్రత్యేక కమిషనర్‌కి ఏఐటియుసి వినతి



కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్‌తో మాట్లాడుతున్న మంజుల

నర్సీపట్నం : ప్రతీ నెలా మొదటి వారంలో అంగన్వాడీలకు వేతనాలు విడుదల చేయాలని అంగన్వాడీ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధ సంఘ నాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మంజుల ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సునీత, ప్రత్యేక కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్‌కి వినతిపత్రం ఇచ్చి కోరినట్లు విశాఖజిల్లా నాయకులు తెలియజేశారు.

వేతనాలు పెంచినప్పటికీ ఇప్పటికీ మూడు నెలల జీతాలు రాలేదన్నారు.

మినీ కేంద్రాల వర్కర్లు వేతన పెంపు చేయాలన్నారు. డీలరు సరుకులు కేంద్రాలకు చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరినట్లు స్థానిక అంగన్వాడీ నాయకులు కోరాడ అనురాధ, కె.కృష్ణవేణి, జి.ఆశాజ్యోతి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో విజయ, నాగరాజమ్మ, లక్ష్మీదేవి, నాగేశ్వరి, సాంతకుమారి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో ప్రజలు వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి

## అనంతగిరి ఎంపీపీ గుజ్జెల పైడితల్లి

అనంతగిరి : అనంతగిరి మండలం పరిధిలో గల గిరిజన గ్రామాల్లో ప్రజలు వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలంలో ప్రారంభం కావడంతో వ్యాధులు సోకే ప్రమాదముందని కనుక ప్రజలు ఇండ్లను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ కాలంలో దోమలు ఎక్కువగా రావడానికి అవ కాశం ఉంటుందని అనంతగిరి ఎంపీపీ గుజ్జెల పైడితల్లి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఎమ్పీటీసీలుతో ఆమె అత్య వసర సమావేశం ఏర్పాటు చేసారు దీనిలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీ లలో అన్ని గ్రామాలకు మలేరియా జ్వరాలు రాకుండా మందులు స్ప్రేయింగ్ చేయించాలని అలాగే అనంతగిరి గ్రామ పంచాయతీ కి 3000 రుపాయలతో వర్కరును నియమించుటకు ప్రతి పాదనలు పంపించామని మండలకేంద్రం పర్యాటక కేంద్రం అయినందున వ్యాపారస్తులు మీటింగ్ ఏర్పాటు చేసి వారి చేత బాధ్యత గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేటట్లు చూడడం మరియు మండలం లో ఉన్న అన్ని వాటర్ స్కీములు లకు క్లోరినేషన్ చేయాలని ఆమె అన్నారు ఈకార్యక్రమములో అనంతగిరి ఎమ్పీటీసీ ధీసరి గంగరాజు మాట్లాడుతూ నాన షెడ్యూల్డ్ పంచాయతీ గుమ్మకోట. పంచాయతీలో భూములు అన్యాక్రాంతం అవుతున్నా యని వాటి వలన అమాయక గిరిజనులు కాపాడ వలసిన బాధ్యత మనపైఉందని అలాగే కాలేజి విద్యార్థినీ విద్యార్థులు కు వసతి సదు పాయాలు నిమిత్తం నిధులు మంజూరు నకు స్తలం కేటాయింపు నిమిత్తం రెవెన్యూ అధి.కారులను సంప్రదించాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన ఎమ్పీటీసీ లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజ లక్ష్మి మాట్లాడుతూ సీజనల్ కాలంలో మలే రియా జ్వరాలు ఎక్కువగా రావడానికి అవకాశం ఉందని జ్వరం వచ్చిన వెంటనే వైద్యులు వద్దకు వెళ్లి రక్తపరీక్ష చేయించు కొని వ్యాధి నిర్ధా రణను బట్టి మందులు వాడాలని ఆమె అన్నారు అలాగే మండల కేంద్రంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వున్న నాలుగు గదులకు వేలంనకు పిలవాలని షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న వారం దరికీ నోటీసులు ఇవ్వాలని సభ్యులు కోరారు ఈ కార్యక్రమములో ఎమ్పీడీఓ రమేష్ రామన్ స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజలక్ష్మి, జిల్లా పార్టీ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు వైస్ ఎమ్పీపి .గుండన్న. ఎమ్పీటీసీ లు కొర్రకొండమ్మ .పల్లిసరస్వతి. జన్నిలక్ష్మి. సలుగు దేవుడమ్మ. పాడి సోమునాయుడు. శ్యాంసన్. ఈఓఆర్ డి మల్లేశ్వరరావు మండలస్తాయి అధికారులు 24 పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు చంద్రన్న బీమా ఆసరా



చంద్రన్న బీమా అందిస్తున్న ఎంపిపి

గొలుగొండ : పేద కుటుంబాలకు చంద్రన్న బీమా ఆసరాగా నిలుస్తుందని ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ అన్నారు. చీడిగుమ్మల గ్రామంలో ఇటీవల మృతి చెందిన మర్రి దేవకాంత కుటుంబ సభ్యులకు చంద్రన్న తక్షణ సహాయం నగదును ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ సోమవారం అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ప్రభు త్వం అన్ని విధాలా బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర వెంకటలక్ష్మి, పోతల రాము, వెలుగు కార్యకర్త శోంబాబు పాల్గొన్నారు.

# వినతులపై వ్యక్తిగత శ్రద్ధతో జిల్లా యంత్రాంగం

విజయనగరం : తమ కష్టాలు అధికారులకు విన్నవిస్తే గట్టెక్కుతామనే కొండంత ఆశతో జిల్లా నలుమూలల నుండి వచ్చిన వినతిదారుల అర్జీలను వాటి వాస్తవాలను పరిశీలించి ఎటువంటి సాకులు చూపకుండా వాటి పరిష్కారమే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం ఎంతో నిబద్ధతతో పనిచేయుట ఎంతైనా ముదావహమని చెప్పవచ్చును. చీరుపల్లి మండలం చీపురుపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన సాకేటి శ్రీనివాసరావు విన్నవిస్తూ తాము ఇద్దరం అన్నదమ్ములనమి తనకు వీలునామా విషయంలో జరిగిన అవకతవకల వలన చాలా అన్యాయం జరిగిందని తమరు విచారించి తనకు న్యాయం చేయాలని వినతి చేశారు. విజయనగరం కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ వారు వన్నివిస్తు రాష్ట్రంలో 60వేల కుటుంబాలు కేబుల్ వ్యవస్థపై ఆధారపడి జీవిస్తున్నామని కొత్తగా పోల్ టాక్స్ కట్టమని జిఓ వచ్చినందున తమ కెంతో కష్టమవుతుందని పోల్‌టాక్స్ కట్టమని ఒత్తిడి, కేబుల్ ఆపరేటర్లపై చేయరాదని విన్నవించారు. భీమ్‌రావు దళిత రక్షణ సమితివారు విన్నవిస్తూ హుదూద్ తుఫాన్‌లో విజయనగరం అశోక్‌నగర్ బొంగవీధి ప్రాంతం నష్టానికి గురికావడం జరిగిందని, నష్ట నివారణ నిమిత్తం అచ్చటి ఎస్సీ, ఎస్టీ బిసిలకు లంకాపట్టణంలో ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, రోడ్లు విస్తరణ వలన కూడా తమ భూములు నష్టపోయామని ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదని, బలహీన కుటుంబాల వారమైన తమను ఆదుకోవాలని విన్నవించారు. ఈరోజు ప్రజా వినతుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్, జాయింట్ కలెక్టర్ కె.వెంకట



రమణారెడ్డి, జాయింట్ కలెక్టర్-2 జె.సీతారామారావు, డిఆర్ఓ వెంకటరావుతో సహా జిల్లా పరిషత్ సిఇఓ వెంకటేశ్వరరావు, ముఖ్య ప్రణాళిక అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# నిర్భయ కేసులో దోషులకు ఉరి శిక్ష పడాల్సిందే..

యావత్ దేశాన్ని కలిచి వేసిన విషయం తెలిసిందే. అత్యాచారం అనంతరం ఆ యువతిని రోడ్డు మీద విసిరేసి నిందితులు వెళ్లిపోయారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితురాలు సింగపూర్‌లో చికిత్స పొందుతూ డిసెంబరు 29 ప్రాణాలు విడిచింది.

ఈ ఘటనతో యావత్ దేశం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ ఘటనలో బాధితురాలిని నిర్భయగా పేర్కొంటూ దేశమంతా పెద్ద ఎత్తున ఆందోళనలు వెల్లువెత్తాయి. నిర్భయ దోషులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కాగా.. ఈ కేసులో విచారణ చేపట్టిన దిల్లీ పోలీసులు ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిలో ఒకరు మైనర్ కావడంతో అతడిని జువైనల్ హోంకు తరలించారు. మూడేళ్ల శిక్ష అనంతరం అతడు 2015లో విడుదలయ్యాడు.

కాగా.. విచారణ సమయంలో నిందితుల్లో ఒకడైన రాంసింగ్ 2013 మార్చి 11న పోలీస్ కస్టడీలోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అదే ఏడాది సెప్టెంబరులో మిగతా నలుగురిని కోర్టు దోషులుగా తేల్చింది. 2017 మే 5న నలుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెల్లడించింది. కాగా.. ఈ శిక్షను సవాలు చేస్తూ దోషుల్లో ముగ్గురు ముద్దాయిలు పవన్, వినయ్, ముఖేశ్‌లు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. తమ శిక్షను తగ్గించి యావజ్జీవ శిక్షగా మార్చాలని కోరారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు జస్టిస్ అశోక్‌భూషణ్, జస్టిస్ భానుమతితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టి వారికి ఉరిశిక్షే సరైనదని తేల్చింది. అయితే క్యురెటివ్ పిటిషన్ వేసేందుకు మాత్రం వారికి అవకాశం కల్పించింది.

# 'కత్తి' పై వేటు

మహేశ్ నగర బహిష్కరణపై అధికారిక ప్రకటన చేశారు. కత్తి మహేశ్ ఈ ఆర్నెల్లలో పోలీసుల అనుమతి లేకుండా హైదరాబాద్‌లోకి ప్రవేశిస్తే అరెస్టు చేసి విచారిస్తామని.. అతడికి మూడేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందని డీజీపీ తెలిపారు.

ప్రపంచంలోని నలుమూల నుంచి ఎవరైనా సరే హైదరాబాద్ వచ్చి పనిచేసుకోవచ్చు. కానీ సమాజ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే మాత్రం ఉపేక్షించబోమని డీజీపీ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.. ఇది ప్రజానీకానికి తెలియజెప్పడానికే కత్తి మహేశ్‌పై కఠిన చర్యలు తీసుకున్నామే తప్ప ఇది వ్యక్తిగత కక్ష కాదన్నారు. ఇలాంటి వ్యక్తులకు సహకరించిన వారిపైనా చర్యలు తీసుకుంటామన్నారు. ఓ టీవీ ఛానల్ కత్తి మహేశ్ వ్యాఖ్యలను పదేపదే ప్రసారం చేసింది. ఇది సమాజానికి మంచిది కాదని పేర్కొంటూ ఆ టీవీ ఛానల్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీచేశామన్నారు. వారిచ్చే సమాధానాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకుంటాం. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ఇలాంటి వ్యాఖ్యలను ప్రసారం చేయడంలో జాగ్రత్త వహించాలి. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం, ప్రజలు, మీడియా, ప్రభుత్వ సంస్థలది కీలక పాత్ర. సమాజంలో అలజడి రేకెత్తించేందుకు ఎవరైతే ప్రయత్నిస్తున్నారో.. వారిని తెలంగాణ అభివృద్ధికి ఆటంకులుగా అనుకోవాల్సి వస్తుంది. ఇలాంటి వ్యాఖ్యలపై ధార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, మీడియా అందరూ సంమయమనంతో వ్యవహరించాలి అని డీజీపీ పేర్కొన్నారు.

# వనరుల సమర్ధ వినియోగంతోనే మెరుగైన జీవనం

ఉపరితల నీటి వనరులు, ఉష్ణోగ్రతలు, గాలి నాణ్యత తదితర సమాచారాన్ని కచ్చితంగా తెలుసుకోవచ్చన్నారు. వనరులను సమర్ధంగా వినియోగించి ప్రజలకు మెరుగైన జీవనం అందించడానికి ఈ సమాచారం దోహదపడుతుందని సీఎం వెల్లడించారు.

సమర్థ నిర్వహణ పద్ధతుల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంచగలిగిన తీరును చంద్రబాబు ఈ సదస్సులో వివరించారు. నదుల అనుసంధానం, భూగర్భ జలాల పునర్వినియోగం, వ్యర్థ నీటి నిర్వహణ తదితర చర్యలతో మెరుగైన ఫలితాలను సాధించామని తెలిపారు. తాగునీటికే కాకుండా వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు కూడా తగినంత నీటిని ఇవ్వగలుగుతున్నామన్న ముఖ్యమంత్రి..., రాష్ట్రంలోని నగరాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామాలలో ద్రవ, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థమైన పద్ధతులలో చేపడుతున్న తీరును వివరించారు. పునరుత్పాదక ఇంధనంపై ప్రధానంగా దృష్టి పెట్టామని... హరిత రాజధాని అమరావతిలో అన్ని ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఐదు లక్షల మంది రైతుల భాగస్వామ్యంతో ZBNF(జీరో బేస్డ్ నాచురల్ ఫార్మింగ్) వైపు వెళుతున్నట్లు తెలిపారు. సమర్థ నాయకత్వం ద్వారానే ఇది ప్రభావవంతంగా ముందుకు సాగుతోందన్నారు. ఇవే పద్ధతులను అనుసరిస్తూ సవ్య దిశలో పయనించడం ద్వారా ప్రపంచంలో నివాసయోగ్యమైన నగరాలను తీర్చిదిద్దుకోవచ్చునని పలు సూచనలు చేశారు.

అమరావతి ప్రజా రాజధాని

అమరావతి ప్రజా రాజధాని అని, ఈ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు 35 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రభుత్వ సంస్థలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన అభివృద్ధిపై దృష్టి సారించామని, ఉన్నతమైన నివాసయోగ్య ప్రమాణాలు పాటిస్తున్నామని వివరించారు. అభివృద్ధిలో పీపీపీ విధానంలో తాము ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. విధానాలను పారదర్శకంగా రూపొందించామని తెలిపారు. యువతకు ఉపాధి దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు.

స్మార్ట్ అర్బన్ హ్యాబిటేట్‌పై ప్రధానంగా పరిశీలించారు. తక్కువ స్థలంలో ఇళ్ల నిర్మాణాలు ఎలా చేయాలో అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి విధానాలన్నింటిని అనుసరించి.. రాష్ట్రంలో కూడా ఇళ్లి నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఈ ప్రపంచ నగరాల సదస్సులో చంద్రబాబుతో పాటూ శ్రీలంక ప్రధాని రనిల్ విక్రమసింఘే, సింగపూర్ ఉప ప్రధాని థర్మన్ షణ్ముగరత్నంలు పాల్గొన్నారు. వారు కూడా పలు కీలక ప్రసంగాలు చేశారు. అంతకముందు సీఎం బృందం సింగపూర్ ఎగ్జిబిషన్‌ను సందర్శించింది.

# స్వామి పరిపూర్ణానంద హౌస్ అరెస్టు

పరిపూర్ణానంద స్వామి బయటకు వెళ్లేందుకు అనుమతించలేదు. భద్రతను కట్టుదిట్టం చేయడంతో పరిపూర్ణానంద ఇంటికే పరిమితమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పరిపూర్ణానంద భక్తులు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలివస్తున్నారు.

# జనసేనకు మద్దతు తెలిపిన చిరు అభిమానులు

ఫ్యాన్స్ అసోసియేషన్ అని నేను ప్రత్యేకంగా ఏదీ పెట్టలేదు. ఆయన సినిమాల్లోకి రాకముందు నుంచే ఆయన నా హీరో. నేను ఎప్పటికీ ఆయన అభిమానినే. చిరు మీద మాట పడితే ఊరుకునేవాడిని కాదు. విజేత సినిమా సమయంలో నువ్వు ఏమవుదామనుకుంటున్నావ్ అని అన్నయ్య అడిగితే నీకు సెక్యూరిటీ గార్డుగా ఉందామనుకుంటున్నా. నాకు అంతకుమించి కోరికలు లేవు అని చెప్పా. ఇప్పటికీ ఆయనపై అదే గౌరవం, అదే ప్రేమ ఉన్నాయి. ప్రజారాజ్యం సమయంలో కూడా నేను ఒక నాయకుడిగా మాత్రమే పనిచేస్తానని చెప్పా. ప్రజా సమస్యలను పట్టించుకునేవారు లేకపోవడంతోనే నేను ఈ రోజు జనసేన పార్టీని స్థాపించాల్సి వచ్చింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలకు బాధ్యత కూడిన రాజకీయ పార్టీలు కావాలి. ప్రజల మధ్య సామరస్యం పెంచే విధంగా అవి ఉండాలి. అంతర్గత విభేదాలు ఉంటే చిరంజీవి అభిమానులు వాటిని విడిచిపెట్టాలి.

ప్రస్తుత పరిస్థితులు చాలా సవాల్‌తో కూడుకున్నవి. మార్పు వచ్చేటప్పుడు కష్టం ఉంటుంది. ప్రస్తుతం జనసేన అలాంటి యుద్ధమే చేస్తోంది. యుద్ధమంటే కత్తులతోనూ, కటారులతోనూ కాదు. భావజాలంతో యుద్ధం. అధికారంలో ఏ పార్టీ ఉన్నా, దానికి ఒక భావజాలం ఉండాలి. అది కేవలం అధికారం కోసం కాకూడదు. ప్రజలకు మీరు ఏం చేయగలరు? యువతకు ఉపాధి అవకాశాలు ఎలా కల్పించగలరు? రైతులను ఎలా నిలబెట్టగలరు? మహిళలకు అభ్యున్నతికి ఏం చేయగలరు. ఈ భావజాలంతో మేము పుస్తకం రాశాం. అందరికీ అర్థమయ్యేలా ఏడు సూత్రాలతో వివరించాం. సోమవారం రోజున ఇంతమంది ప్రేమాభిమానాలతో జనసేనలో చేరినందుకు ధన్యవాదాలు అని అన్నారు.

# 'అధికారంలోకి రాగానే సీపీఎస్‌ను రద్దు చేస్తాం'

ఇళ్లు కట్టించారు. ఇళ్లస్థలాలను అందించారు. వైఎస్సార్ పేదల కోసం సేకరించిన స్థలాలలో ఇప్పుడు బాబు అవినీతి ప్లాట్లు నిర్మిస్తామంటున్నారు. అడుగుకు రూ. వెయ్యి అయ్యే ప్లాటును బాబు 2వేల రూపాయలకు అమ్ముతాడట. మూడు లక్షలు అయ్యే ప్లాటును బాబు 6లక్షలకు అమ్ముతాడట. మూడు లక్షలు ప్రభుత్వం మాఫీ చేయగా.. మరో 3 లక్షలు పేద ప్రజలు 20 ఏళ్ల వరకూ నెలకు రూ.3 వేలు కట్టాలట. మీకు ప్లాటు ఇస్తే ?కాదనకుండా బంగారంలా తీసుకోండి. అధికారంలోకి రాగానే ఆ డబ్బులను మాఫీ చేస్తాం. ఎన్నికల సమయంలో రూ. 87వేల 612 కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ బాబు ఇచ్చిన డబ్బుతో వడ్డీలు కూడా మాఫీ కాలేదు. పొదుపు సంఘాల రుణాలు మాఫీ అన్నారు..కానీ రూపాయి కూడా మాఫీ చేయలేదు' అని ఆరోపించారు.

జనసేనది స్వరూపం లేని పార్టీ

తనం ఉందంటున్నారు. అయితే దానిపై నీ పార్టీ ఏం నిర్ణయాలు తీసుకుంది'... అని తప్పుబట్టారు. పవన్ జనసేన అంటే సింగిల్ మ్యాన్ ఆర్మీ కూడా కాదని... కేవలం వన్ మ్యాన్ షో అనొచ్చని అన్నారు... పవన్ విష బీజాలు నాటేలా వ్యాఖ్యలు చేస్తున్నారని...అది చాలా ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
'e' Procurement Short Tender Notice No.20/2018-19/SE(W)/EE-IVB/DB, Dt:09-07-2018

| | | |
|---|---|---|
| 01. | Number of Works | : 2 Nos |
| 02. | Value of Works (ECV) | : Rs.9.12 Lakhs |
| 03. | Down Loading Starting Date | : 10-07-2018 @ 11.00 AM |
| 04. | Down Loading Ending Date | : 13-07-2018 @ 3.00 PM |
| 05. | Last date of Bid submission | : 13-07-2018 @ 3.30 PM |
| 06. | Date of Opening of Tender | : 13-07-2018 @ 4.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-IV(B) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in.
EE-IVB
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ
ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

# ఆగష్టు 31 నుంచి అమెరికాలో తెలుగు మహాసభలు

## “ఆప్త” సేవలు ప్రశంసనీయం

### మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నం: అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ మహా సభలు ఆగష్టు 31 నుంచి సెప్టెంబరు 2 వరకు మూడు రోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆప్త సి.ఏ.సి ఛైర్మన్ శ్రీనివాస్ చందు, కన్వీనర్ ధీరజ్ ఆకుల, కో కన్వీనర్ రెడ్డయ్య పత్తిపాటి తెలిపారు. దసపల్లాలో వీరు ఆహ్వాన సభను ఘనంగా నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సభకు రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అమెరికాలో తెలుగు వారితోపాటు ఇక్కడ తెలుగు రాష్ట్రాలలో కూడా ఆప్త అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వారు చేపడుతున్న కార్యక్రమాలు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో అక్కడ ప్రజల మన్ననలు పొందుతున్నాయన్నారు.

ఈ నేపధ్యంలోనే ఆప్తకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. భవిష్యత్‌లో కూడా తెలుగు ప్రజలు సంక్షేమానికి ఆప్త నిరంతర సేవలందించాలని మంత్రి గంటా ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా 10వ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆప్త ప్రతినిధులు ఎస్ రమేష్, చందు జనార్ధన్, ఎమ్మెల్యే కదిరి బాబురావు, విశ్రాంత డిజిపి నండూరి సాంబశివరావు, ఏ.యు నూతన రిజిస్ట్రార్ నిరంజన్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ,

శ్రీనుబాబు, గుంటూరు నరశింహమూర్తి, ప్రొఫెసర్ సోమనాధ్, మంగబాబు, ఉమేష్, రామేశ్వరరావు, ఆకుల చంద్రశేఖర్, ప్రభు, ఆనంద్, ఉషశ్రీలతో పాటు సుమారు 200 మంది ప్రముఖులు ఈ సభలో పాల్గొన్నారు.

# డెంగ్యూ దోమల నివారణపై దృష్టి సారించాలి ...

### జోన్ -4 కమిషనర్ ఎస్. రమణమూర్తి ...



కంచరపాలెం : డెంగ్యూ దోమల నివరణపై దృష్టి సారించాలని అపార్ట్ మెంట్స్ బిల్డర్లకు జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి సూచించారు. ఈమేరకు జ్ఞానపురం మరియాదాస్ కల్యాణమండపంలో సోమవారం సాయంత్రం అపార్ట్ మెంట్స్ బిల్డర్లకు డెంగ్యూ దోమల నివరణపై అవగహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పరిశరాలు పరిశుభ్రంగా లెకపోవడం వలనే డెంగ్యూ దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు . ముఖ్యంగా నూతనంగ నిర్మాణాలు చెపడుతున్న ప్రాంతల్లో నీరు నిల్వ ఉండటం అలాగే ఆయా ప్రాంతల్లో వ్యర్థాలు పేరుకుపోవడమే డెంగ్యూ దోమల వ్యాప్తికి కారణమన్నారు . అపార్ట్ మెంట్స్ బిల్డర్స్ , నూతన గృహ నిర్మాణ దారులు నిర్మాణాలకు వాటరింగ్ చేసే సమయంలో ఎక్కడ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు . అదేవిదంగా నూతన నిర్మాణాలవద్ద వ్యర్థాలు లేకుండా జాగ్రత్తలు పాటించడం తోనే డెంగ్యూ దోమల నివారణ సాధ్యమన్నారు. ఇకపై జోన్ -4 పరిదిలో వార్డు వారిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని నూతన నిర్మాణాల వద్ద వ్యర్థాలు గుర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తమని హెచ్చరించారు.

కార్యక్రమంలో సహయక వైద్యధికారి మురళీ మోహన్, సహయక టౌన్ ప్లానింగ్ అదికారి మధుసూదన్ వివిద వార్డు ల శానిటరీ ఇన్సపెక్టర్లు పాల్గున్నారు .

# పేద విధ్యార్థులకు పీవీయస్ హెల్పింగ్‌హ్యాడ్స్ చారిటబుల్ సంస్థ చేయూత



గాజువాక: తండ్రి మరణంతో చదువు భారంగా మారిన ఇద్దరు విధ్యార్థులకు పీవీయస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు పిండి వెంకట సురేష్ చేయూతనిచ్చారు. సోమవారం గాజువాక బీసీ రోడ్డులోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు తమ ట్రస్టు ద్వారా పుస్తకాలను అందజేసారు.

ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మనకున్నదానిలో మనం ఇతరులకు ఎంతో కొంత ఇచ్చి పరోపకారానికి పాటు పడాలని సూచించారు.

సమాజ సేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే ఈ విద్యాదర్థులకు భవిష్యత్‌లో వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చారిటబుల్ సభ్యులు అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 15 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి మూడు, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి నాలుగు, ఆరవజోన్‌కు సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 159 ఫిర్యాదులు

విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 159 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 159 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 47 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 17, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి 7, ఐదవ జోన్‌కు సంబంధించి 72, ఆరవ జోన్‌కు సంబంధించి 15 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 16, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 5, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 58, యుసిడి విబాగానికి సంబంధించి 10, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, అదనపు కమిషనర్ (జనరల్)/సి సెక్షన్ విభాగానికి సంబంధించి ఒకటి, ఇ.ఇ (పిఎల్ అండ్ సి) విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 33, ఇతరులకు సంబంధించి 34 ఫిర్యాదులు అందాయి.

# కత్తిమహేష్‌పై చర్యలు తీసుకోవాలి




అనకాపల్లి: హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన సినిమా రచయిత కత్తి మహేష్‌పై చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేస్తూ స్దానిక నెహ్రుచౌక్ జంక్షన్‌లో పలువురు డిమాండ్ చేసారు. పెద రామ సంతబయల యూత్ ఫోర్స్ ఆద్వర్యంలో దిబ్బవీధి, నాగవంశం వీధి, కోట్ని వీధి, వేల్పులవీధి, ప్రాంతాలకు చెందిన, రామాలయ నిర్వాహకులు ఆ ప్రాంతాలకు చెందిన యువకులు దర్నాలో పాల్గొని మహేష్ తీరును ఎండగట్టారు. శ్రీరాముడు పై చేసిన వ్యాఖ్యాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. లేకుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున నినాదాలు చేసారు ప్రదర్శన నిర్వహించారు. మానవహారం చేపట్టారు.

# గీతం బిఏ విద్యార్థికి ఐఐటిలో సీటు



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా బిఎ సోషల్ సైన్స్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థికి హిమాచల్ ప్రదేశ్‌లోని ఐఐటి మండీలో ఎమ్.ఎ. డవలప్‌మెంట్ స్టడీస్‌లో సీటు లభించింది. గీతం బి.ఎ. సోషల్ సైన్స్ కోర్సులో పొందిన శిక్షణ ద్వారా ఐఐటి-మండీ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించడంతో పాటు మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ)లో సహితం విజయం సాధించినట్లు విద్యార్థి ఎన్.సత్య కిషన్ కుమార్ తెలిపారు. విద్యార్థి ప్రతిభను గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని సోమవారం అభినందించారు.

# గీతం అధ్యాపకునికి యంగ్ ఫ్యాకల్టీ అవార్డు

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ బి.రాజేష్ కుమార్‌కు వీనస్ ఇంటర్నేషనల్ సంస్థ యంగ్ ఫ్యాకల్టీ అవార్డు లభించింది. ఇటీవల చెన్నైలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో డాక్టర్ బి.రాజేష్‌కుమార్ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# ముగిసిన మరిడిమాంబ ఉత్సవాలు

- అమ్మవారిని దర్శించుకున్న వెలగపూడి , వంశీకృష్ణ
- నయన మనోహరంగా సాంస్కృతిక ప్రదర్శనలు



చినవాల్తేరు రెల్లివీధి గ్రామదేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. హరిహరబాల రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో గత 9 రోజులనుంచి జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల ఆఖరి రోజైన ఆదివారం తెల్లవారుజామునుంచి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన పులి డ్యాన్స్‌లు, కోలాటం, తప్పెటగుళ్ళు, సాముగరిడి కాళీమాతలు, నవదుర్గలు, కోయ డ్యాన్స్‌లు, సర్ప నృత్యాలు, అఘోర నృత్యాలువంటి జానపద కళారూపాలు అందరినీ ఆకర్షించాయి.

మహిళలు అమ్మవారి ఘటాలు, కలశాలతో చినవాల్తేరు, పీతల వీధి, వుడా పార్కు, అప్పుఘర్ మీదుగా తెన్నేటి పార్కు వరకు అమ్మవారిని కన్నులపండువగా ఊరేగించారు. వీటితోపాటు కీరవాణి ఆర్కెస్ట్రా, క్యాలూ ఆర్కెస్ట్రా, మెగా డ్యాన్స్, బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వైకాపా తూర్పు సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్, సోషల్ వర్కర్ మహమ్మద్ గౌస్, వ్యాపారవేత్త ఆకుల శ్రీనివాసరావు, వైకాపా నాయకులు మధుపాడ రవికుమార్, షేక్ ఆజాం ఆలీ, నక్కా శ్రీనివాస్, తెదేపా నాయకులు పీతల అమరేంద్ర, నిర్వాహకులు నీలాపు ధర్మరాజు, ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, ఎన్.వెంకటరావు, చెన్నా తిరుమలరావు, ఎన్.చంద్రశేఖర్, ప్రతాప్, సిహెచ్.దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌రోడ్స్ ఏర్పాటుకు డ్రెయిన్స్ ఆటంకం లేకుండా చూడండి

- ఊటగెడ్డ డ్రెయిన్‌ను సత్వరం పూర్తి చేయండి
- పనులకు ఆటంకం లేకుండా సత్వరం నిర్వహించండి
- ఆక్రమణలు లేకుండా స్మార్ట్ రోడ్స్ ఏర్పాటుకు వెసులుబాటు
- స్మార్ట్ సిటీలలో భాగంగా స్మార్ట్‌వీధులు ఏర్పాటు
- మైనర్ డ్రెయిన్లు, మేజర్ డ్రెయిన్స్ ఏర్పాటు చేయండి
- సివిల్ సప్లయిస్ ఆఫీసు, జెసి బంగళా ఎదురుగా, ఆకాశవాణి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : స్మార్ట్‌సిటీలో భాగంగా స్మార్ట్ రోడ్స్, స్మార్ట్ స్ట్రీట్స్ ఏర్పాటుకు డ్రెయిన్ ఆటంకం లేకుండా చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.

క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన వివిధ ప్రాంతాలలో పర్యటించి పలుసూచనలు చేశారు. 17, 18, 19 వార్డులలో పలు ప్రదేశాలలో పర్యటించి పలు సూచనలు చేశారు. ఊటగెడ్డ, డ్రెయిన్ పనులు పరిశీలించి సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు.అన్ని పూడికలు తీయడం ద్వారా మురుగుపారుదలకు అవకాశం కల్పించాలని కోరారు.

స్మార్ట్‌సిటీ పనులకు ఆటంకం లేకుండా సత్వరం పూర్తి చేయాలని కోరారు. ఆక్రమణలకు అవకాశం లేకుండా స్మార్ట్‌రోడ్స్, స్మార్ట్ స్ట్రీట్స్ ఏర్పాటుకు దోహదపడాలని పేర్కొన్నారు. అవసరమైన చోట మైనర్‌ఇ మేజర్ డ్రెయిన్లను ఏర్పాటు చేయాలని కోరారు. సివిల్ సప్లయిస్ ఆఫీసు, జె.సి బంగళా ఎదురుగా, ఆకాశవాణి, ఆఫీసర్స్ క్లబ్, పాండురంగాపురం రజకకాలనీ, కిర్లంపూడి లే అవుట్, వుడా పార్కు, ఆర్.కె.బీచ్ ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు.

పర్యటనలో యస్.ఇ వెంకటేశ్వరరావు, ఇ.ఇ వేణుగోపాలరావు, అయికాం ప్రతినిధి ప్రభు, రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ సుధాకర్, ఏసిపినాయుడు, డి.ఇ. శ్రీనివాస్, ఏ.ఇ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ అధికారులతో భారతీయ ఆర్మీ అధికారుల భేటీ

- పరిశోధన, అభ్యసన అంశాలపై వర్సిటీ అధికారులతో చర్చలు
- వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్శిటీ: భారతీయ ఆర్మీలో పనిచేసే ఉద్యోగులకు ఉపయుక్తంగా నిలచే దిశగా ఆంధ్ర విశ్వవిద్యాలయం, భారతీయ ఆర్మీ సంయుక్తంగా కలసి పనిచేయనున్నాయి. దీనిలో భాగంగా పరిశోధన, అభ్యసన అంశాలపై పనిచేయడానికి చర్చించారు. సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సమక్షంలో ఆర్మీ అధికారుల బృందం వర్సిటీని సందర్శించింది. ఆర్మీ అధికారులకు, సిబ్బందికి ఉపయుక్తంగా ఉండే కోర్సులు, కార్యక్రమాల నిర్వహణకు వర్సిటీ సిద్దంగా ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు వివరించారు.

బ్రిగేడియర్ బి.ఎస్ రావత్, బ్రిగేడియర్ జె.కె రావులతో కూడిన బృందం న్యూఢిల్లీ నుంచి ఏయూకు విచ్చేసింది. వీరికి వర్సిటీ ప్రాధాన్యతలు, ప్రత్యేకతను వీసీ వివరించారు. ఇప్పటికే నేవీ, ఎయిర్‌ఫోర్స్ సిబ్బందికి అందిస్తున్న కోర్సులను సైతం వీరికి వివరించారు. ఇంజనీరింగ్, డిప్లమో, సైన్స్, సోషల్ సైన్స్ విభాగాలలో వారికి అందిస్తున్న కోర్సులు, వాటి ఉపయోగాలను వీసీ నాగేశ్వర రావు వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇప్పటికే ఇండియన్ నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లతో ఎంఓయూలు చేసుకుని సిబ్బందికి అవసరమైన నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న విధానాన్ని ఇండియన్ ఆర్మీ అధికారులకు తెలియజేశారు.

వర్సిటీలో సెటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్‌ను ఏర్పాటు చేయడానికి కృషిచేస్తున్నట్లు వీసీ అన్నారు. ఇండియన్ ఆర్మీ చీఫ్‌తో భేటీ కావాలని ఆర్మీ అధికారులు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావును ఆహ్వానించారు. నెలాఖరులోగా ఐదు ఎంఓయూలు చేసుకోవడానికి ప్రతిపాదనలను బ్రిగేడియర్ జె.కె రావు ప్రతిపాదించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు, అకడమిక్ సెనేట్ సభ్యులు డాక్టర్ కుమార్ రాజ, ఆచార్య పి.మల్లికార్జున రావు, ఉజ్వల్ కుమార్ ఘటక్, డాక్టర్ చల్లా రామకృష్ణ , నేవీ చీఫ్ ఇంజనీర్ బ్రిగేడియర్ కుమనన్, బ్రిగేడియర్ గిరీష్ జోషి, కల్నల్ ఏ.కె రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవీ క్రీడా శిక్షణ శిభిరం




అనకాపల్లి : పట్టణంలోని గౌరీ వ్యాయామ శాలలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న వేసవి క్రీడా శిక్షణా శిభిరం ఆదివారంతో ముగిసింది. కోచ్ శిలపరశెట్టి బాబీ ఆద్వర్యంలో జరిగిన ఈ శిభిరానికి ముఖ్యఅతిథిగా దాడి జయవీర్, పాల్గొని క్రీడాకారులకు టీషర్ట్స్, సర్టిఫికెట్లు పాలు, బిస్కెట్లు పంపిణీ చేసారు. ఈ శిభిరంలో నేర్చుకున్న విద్యను, మరింత అభివృద్ధి చేసుకోవాలని, సూచించారు. జిమ్‌కు తరుచూ వచ్చి, మరింత నైపుణ్యం సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎం.ఎన్.ఎస్. అప్పారావు, బుద్ద శ్రీనివాసరావు, బుద్ద రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### బెట్టింగ్ నియంత్రించాలి

క్రికెట్‌తో పాటు ఆటల పోటీలపై సాగుతున్న జూదాన్ని (గాంబ్లింగ్), పందాలను (బెట్టింగ్) చట్టబద్ధం చేయాలంటూ లా కమిషన్ చేసిన సూచన ఏ మాత్రం సహేతుకంగా లేదు. చట్ట విరుద్ధంగా సాగుతున్న జూదాన్ని అరికట్టడం సాధ్యం కాదు కనుక, దానిని చట్టబద్ధం చేసి నియంత్రించడం ఒక్కటే కనిపిస్తున్న మార్గమని కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో అభిప్రాయపడ్డది. కానీ దీనివల్ల జూదాన్ని చట్టబద్ధం చేయడం, నైతికతను ఆపాదించడం జరుగుతుందే తప్ప, దాని దుష్ఫలితాలను అరికట్టడం మాత్రం సాధ్యం కాదు. లా కమిషన్ చేసిన సూచనలలో రెండు ప్రధానాంశాలు ఉన్నాయి. ఒకటి జూదాన్ని అనుమతించడం వల్ల దానిని నియంత్రించవచ్చు. దానిపై అనేక పరిమితులను విధించడం ద్వారా దుష్ఫలితాలను అరికట్టవచ్చు అనేది. రెండు- దీనివల్ల వచ్చే ఆదాయాన్ని సమాజ సంక్షేమానికి ఉపయోగించుకోవచ్చు అనేది. కానీ ఇవి ఆచరణాత్మక, ఆమోదయోగ్య ప్రతిపాదనలు కావు. లా కమిషన్ సూచనలు మన దేశంలో జూదంపై మొదటినుంచీ ఉన్న కఠిన నిబంధనలు తొలిగింపజేసే విధంగా ఉన్నా యి. విదేశాల్లో జూద గృహాల వల్ల, ఇతర మార్గాల జూదం మూలంగా వ్యసనపరులకు, వారి కుటుంబాలకు జరుగుతున్న నష్టాన్ని గమనిస్తే లా కమిషన్ చేసిన సూచన ఎంత హానికరమో అర్థమవుతుంది. లా కమిషన్ చెప్పిన సూచనలు అమలు చేస్తే, ఉపయోగాల సంగతి ఎట్లా ఉన్నా, దేశవ్యాప్తంగా జూదగృహాలు (కేసీనోలు) వెలిగిపోతాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశంలోకి ప్రవహిస్తాయి కనుక, ఇదొక కోట్లాది రూపాయల వ్యాపారంగా పరిఢవిల్లుతుంది. లా కమిషన్ నివేదిక విదేశీ కంపెనీలు ప్రత్యక్ష పెట్టుబడులతో దేశమంతటా జూద గృహాలు నెలకొల్పడానికి ప్రాతిపదికను సృష్టించేదిగా ఉన్నది. జూదాన్ని, పందాలను అనుమతిస్తూ, మ్యాచ్ ఫిక్సింగ్, చీటింగ్‌లను అరికట్టడానికి కఠిన చట్టాలు తేవాలని లా కమిషన్ సూచించింది. ఆ కఠిన చట్టాలేవో జూదాన్ని, పందాలను అరికట్టడానికి కూడా ఉపయోగించవచ్చు కదా! జూదాలు, పందాలలో అక్రమ లావాదేవీలను అరికట్టడానికి ఆధార్, పాన్‌కార్డులను జతచేయాలని కమిషన్ సూచించింది. నగదు ద్వారా కాకుండా ఆన్‌లైన్ లావాదేవీలపై ద్వారానే ఈ జూదాలు, పందాలు జరిగేవిధంగా నిబంధనలు రూపొందించాలని పేర్కొంది. ఒక వ్యక్తి నెలకు లేదా ఆరు నెలలకు, ఏడాదికి ఎన్నిసార్లు లావాదేవీలు సాగించాలనే (జూదమాడాలనే) విషయమై పరిమితి ఉండాలని కమిషన్ అభిప్రాయపడ్డది. తక్కువ వయసువారి ని, ప్రభుత్వ సబ్సిడీలు ఉపయోగించుకునేవారిని, ఆదాయపు పన్ను పరిధిలో లేనివారిని జూద వేదికలకు చేరకుండా నిషేధించాలని కూడా ప్రతిపాదించింది. కానీ చట్టబద్ధంగా సాగేవాటికే ఇవన్నీ వర్తిస్తాయి. చట్టం అనుమతించనివన్నీ, చట్టవిరుద్ధంగా సాగుతూనే ఉంటాయి. అక్రమ ధనాన్ని సక్రమం చేసుకునే కార్యకలాపాలను అడ్డుకోవడం ఎట్లా అనే సమస్య మిగిలే ఉంటుంది. సమాజం లో జూద సంస్కృతి పెరిగిపోయిన తర్వాత చిన్న పిల్లలను దూరంగా పెట్టడం కష్టం. వ్యసనానికి అలవాటు పడ్డవారు, చట్టం విధించిన పరిమితిని అతిక్రమించే ప్రయత్నం చేస్తారు. ఆస్ట్రేలియాలో జరిగిన ఒక అధ్యయనంలో జూదం వల్ల లక్షలాదిమంది నష్టపోయారని, వారి కుటుంబాలపై ఈ ప్రభావం ఉందని తేలింది. అనేక మం ది విశ్వవిద్యాలయ విద్యార్థులు జూదాల వల్ల జీవితంలో దెబ్బతిన్నారని వెల్లడైంది. జూద గృహా ల వల్ల సమాజం బాగుపడిన దాఖలాలు ప్రపంచంలో ఎక్కడా కనిపించవు. జూదాలపై, పందాలపై విధించే పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని సామాజిక సంక్షేమ పథకాల కోసం ఉపయోగించుకోవచ్చుననే సూచన హాస్యాస్పదమైంది. జూదం ఆడేవారిని, ఇతర వ్యసనపరులను సమాజం చులకనగా చూస్తుంది. సామాజిక కట్టుబాట్ల మూలంగా చాలామంది వ్యవసనాలకు దూరంగా ఉంటారు. ఈ విషయంలో చట్టం కన్నా, సామాజిక ఒత్తిడి చక్కగా పనిచేస్తుంది. జూదం ఆడేవారు మొదట్లో రహస్యంగా అందులోకి దిగుతారు. చాలామంది పరువు ప్రతిష్ఠలకు నష్టమని భావించి దూరంగా ఉంటారు. కానీ జూదాన్ని చట్టబద్ధం చేయడం వల్ల నైతిక శక్తి బలహీనపడుతుంది. ఆధునిక యుగంలో సామాజిక పరివర్తనకు దోహదపడటం తన బాధ్యతగా ప్రభుత్వం గుర్తించాలె కానీ తమకు చేతకాద ని చేతులు దులుపుకోకూడదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అక్రమ, నీతి బాహ్య కార్యకలాపాల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. పేకాట క్లబ్బుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి కనుక, వాటిని నిషేధించారు. కల్తీ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకున్నారు. సంఘ విద్రోహ కార్యకలాపాలకు స్థానం లేకుండా చేస్తున్నారు. సమాజానికి ఉపయోగపడే, నీతిబద్ధమైన వ్యాపారాలు సాగించాలని స్పష్టం చేశారు.

## మీకోసం అర్జీల పరిష్కారం వేగవంతం : ఆర్డీఓ

నర్సీపట్నం : మీకోసం కార్యక్రమంలో దాఖలైన అర్జీలను వేగంగా పరిష్కరించాల్సిందిగా రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారసబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. కోటవురట్ల మండలం కె.పి. అగ్రహారానికి చెందిన 12 మంది రైతులు తాము సాగుచేసుకుంటున్న ఇనాం భూమి పై తమకు పట్టాలు ఇప్పించవలసిందిగా కోరుతూ చంటిబాబు రాజు సారధ్యంలో విన్నవించుకోగా దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హామీ ఇచ్చారు. పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన దడాల వీర్రాజు తనకు పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. తమకు తూర్పు కాపు బీసీ ధ్రువపత్రాలను జారీ చేయాల్సిందిగా కోనేరు రామక అష్ణ సారధ్యంలో తూర్పు కాపులు దరఖాస్తు సమర్పించారు. ఉత్తరాంధ్రలో అన్ని మండలాల్లో బీసీ దృపత్రాలు జారీ చేస్తున్నారని, నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో మాత్రమే జారీ చేయట్లేదని తమకు న్యాయం చేయాల్సిం దిగా విన్నవించుకున్నారు. నర్సీపట్నం నకు చెందిన సేనాపతి నాగమణి తన ఇంటిపై తన సోదరుడు నకిలీ పత్రాలు సృష్టించి తమను ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం

ఓఎల్ పురానికి చెందిన మేకల మంగ తనకు అయ్యన్న కాలనీలో మంజూరు చేసిన ఇంటిని తిరిగి వేరొకరికి కేటాయించారని, దీనిపై తనకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. పెద్ద బడ్డేపల్లి కి చెందిన పెంటకోట రాజులు ఇతరులు తమకు పందుల మూలంగా ఇబ్బందిగా ఉందని తక్షణం పందుల పెంపకం దారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు. వ అద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు ఇప్పించాల్సిందిగా కొందరు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లు వి.వి.వి.రమణ, కనకారావు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ నిధులతో పాఠశాల ప్రహారి, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ ప్రారంభించిన బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి



అచ్యుతాపురం: రాంబిల్లి మండలం వెల్చూరు పంచాయితీ శివారు విజయరాంపురం అగ్రహారంలో ప్రభుత్వ పాఠశాలలో బ్రాండిక్స్ సంస్థ నిధులతో నిర్మించిన ప్రహారి గోడను, గేటును, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ శాలలకు అవసరమైన సదుపాయాలను కల్పించడం వలన విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, మంచి ఆరోగ్య అలవాట్లు నేర్చుకుంటున్నారన్నారు. అచ్యుతాపురంలోని పలు పాఠశాలలో బ్రాండిక్స్ సంస్థ కల్పించిన సదు పాయలు సత్ఫలితాల నిచ్చాయ న్నారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి తమ పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించినందుకు బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ సంస్థ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 301జీఓ ప్రకారం క్రమబద్ధీకరణ ఉత్తర్వులు పొందినవారికి భూబదలాయింపు పత్రాలు ఇవ్వాలి -సిపిఐ డిమాండ్




గాజువాక : నియోజకవర్గంలో హౌస్ కమిటీ పరిధిలోని భూ బాధితులకు భూ బదలాయింపు పత్రాలను (కన్వే యన్స్ డీడీలను) గాజువాక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ చేయించి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ డిమాండ్ చేసింది. సోమవారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గాజువాక మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం గాజువాక తహసీల్దార్ సి చంద్రశేఖర్‌కు సీపీఐ ప్రతినిధి వర్గం వినతిపత్రం అందజేసింది.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏజె స్టాలిన్ మాట్లాడుతూ గాజువాక రెవెన్యూ గ్రామం పరిదిలో 900 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొన్ని వేల ఇళ్ళను, నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తూ 301 జిఓ ప్రకారం క్రమబద్ధీకరణ ఉత్తర్వులు నగరదు చెల్లించిన వారికి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. క్రమబద్ధీకరణ ఉత్తర్వులు వంద చదరపు గజాలలో నిర్మాణంలో ఉన్న వారికి ఉచితంగా ఇవ్వడమైనదన్నారు. జీఓ 301లోని 14వ నిబంధనలో కన్వేయన్స్ డీడీ పొందిన 5 సంవత్సరాల తరువాత ధరఖాస్తు దారునికి అమ్ముకునే హక్కు వస్తుందని పొందుపరచడమైందన్నారు.

గాజువాక తహసీల్దార్ వారి కార్యాలయం ద్వారా ఇచ్చిన క్రమబద్ధీకరణ ఉత్తర్వు లలో ధరఖాస్తు దారునకు భూ బదలాయింపు పత్రాలను అందజేస్తారని, భూ బదలాయింపు పత్రం పొందుటకు రిజిస్ట్రేషన్ మరియు స్టాంపు డ్యూటీ ఖర్చులను ధరఖాస్తు దారుడు చెల్లించవలెనని, ఆ ఉత్తర్వులో పేర్కొనడం జరిగిం దన్నారు. అయితే క్రమబద్ధీకరణ ఉత్తర్వులలోని రెండవ షరతులో ఉత్తర్వులు జారీ చేయబడిన 5 సంవత్సరాల వరకు అన్యాక్రాంతం చేయకూడదని ఉందన్నారు. షరతు లను సవరిస్తూ 31-05-2018న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 279లో కన్వేయన్స్ డీడీ పొందిన, రెండు సంవత్సరాల తరువాత స్థానిక సంస్థకు బిల్డింగ్ ప్లాన్ పొందుటకు తనకా పెట్టబచ్చని నిర్మాణం విస్తరించు కునుటకు బ్యాంకు రుణములు పొందవచ్చు అన్నట్లు ఉందని అన్నారు. 301 జీఓ ప్రకారం ధరఖాస్తు దారులకు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇచ్చారని ఈ ఉత్వర్వులలో తెలియపరిచినట్లు తెలిసిందన్నారు. భూ బదలాయింపు పత్రం (కన్వేయన్స్ డీడీ) ఎవరికి ఇవ్వలేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి భూ బదలాయింపు పత్రాలను గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ చేసి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ నగర కార్యదర్శి మరిపల్లి పైడిరాజు, సహాయ కార్యదర్శి కె సత్యాంజనేయ, నగర కార్యవర్గ సభ్యులు డి వెంకటరావు, టీ సాంబ మూర్తి, సమితి సభ్యులు అప్పారి విష్ణుమూర్తి, ఎల్లేటి శ్రీనివాసరావు, పోలారావు, దుర్గారావు తదితరులు ఉన్నారు.

## కవి సమయం

### స్వార్థపరులు ప్రజలకు మంచి చేయరు

స్వార్థం అనేది మనిషికి ఉండే దుర్గుణాలలో ఒకటి. స్వార్థం వీడితే మనిషి మనస్సు దైవత్వంతో నిండిపోతుంది. అయితే నేడు అందరిలోనూ స్వార్థం ఎక్కువైపోయింది. దేశాన్ని నడిపించే నాయకులు, అధికారులు స్వార్థంతో దేశప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. నాయకులు, అధికారులు స్వార్థచింతన మానితే మనదేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. తమ వారికి మాత్రమే మేలు జరిగే పథకాలను ప్రవేశపెడుతున్నారు. తమకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అవి ఏమీ లేదు. అంతా దొంగలే. ఖరీదయిన ఖద్దరు దొంగలు కాబట్టి మనం నాయకులను ఎన్నుకొనేటప్పుడు మంచి వ్యక్తిత్వం, సేవా దృక్పథం ఉన్నవారిని ఎన్నుకోవాలి. అప్పుడు మనకు మేలు కలుగుతుంది. రాజకీయ నాయకులు తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తే అధికారులు కూడా సక్రమంగా పనిచేస్తారు. కానీ నేటి నాయకులు ఎన్నికలలో విపరీతంగా ధనాన్ని ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక దానికి పదిరెట్లు ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారు. ప్రజలు కూడా నోట్లకి ఓట్లను అమ్ముకుంటున్నారు. స్వార్థపరులగు రాజకీయ నాయకుల గురించి ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'క్రూరమృగము నడవి గూల్చ వేటయగును
క్రూరు నూర గూల్చ నేరమగును
స్వార్థపరులు చేయు చట్టము లిట్లుండు
త్రిపురనేని వాణి తెలుగుబాణి'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : ద్వాదశి సా.3.43; రోహిణి రా.1.34; సా.వ.5.55ల 7.27.

మంగళవారం 10-07-2018

**మేషం :** మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభి స్తుంది. ఎదుటివారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయ నాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది.

**వృషభం :** విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

**మిధునం :** వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయం కృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరి చయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి.

**కర్కాటకం :** మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం.బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

**సింహం :** విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి.

**కన్య :** స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందు లవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల :** కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి.

**వృశ్చికం :** ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు :** ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యు లకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

**మకరం :** ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది.

**కుంభం :** స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మార్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

**మీనం :** స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

## మాట నిలబెట్టుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్

### పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజా సంఘాలు

### లక్ష విరాళం ప్రకటించిన దాడి రత్నాకర్

అనకాపల్లి .... జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ప్రజా సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. స్థానిక సుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో సోమవారం ఉదయం ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా డైట్‌కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ హాజరై మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కళ్యాణం వివిరమణ సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బాసనటగా నిలిచి వారి సంక్షేమం కోసం రెండులక్షల నిధులను ఇవ్వడం ద్వారా కార్మికుల కుటుంబాలలో మనోధైర్యం నింపారని అన్నారు. అలాగే తమవంతుగా లక్షరూపాయిల సుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంక్షేమ నిధికి ఇస్తానని ప్రకటించారు.




జనసేన నాయకులు శీరందాసు గోవింద, సిపిఎం నాయకులు. ఎ. బాలకృష్ణ, సిపిఐ నాయకులు వైఎన్ భద్రం, మాజీ వైస్ చైర్మన్ విల్లూరిపైడారావు, ప్రజా రాజకీయవేదిక కన్వినర్ కనిశెట్టి సురేష్‌బాబు, దూలం గోపి, విల్లూరి రాము, కోరిబిల్లి శంఖరరావు, ఏ.వి. నూకేశ్వరరావు, మళ్ల శ్రీని, బర్నికాన రాము, తదితరులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి పవన్ కళ్యాణ్ స్పందించి విశాఖలో జరిగిన కార్యక్రమంలో రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేయడం అభినందనీయమన్నారు. పవన్‌కళ్యాణ్ చూపిన, ఉదారత విస్మరించలేనిదని కొనియాడారు.

## హాస్యవల్లరికి అనూహ్య స్పందన

అనకాపల్లి ..... పట్టణంలోని గౌరీ సంఘం మళ్ల జగన్నాధం కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన హాస్య వల్లరి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. స్థానికులు చెప్పిన జోక్స్ అందరిని అలరించాయి. అలాగే ప్రముఖ సాహితీ వేత్త కురుచ నర్సింహనాయుడు చేసిన ప్రసంగానికి, విశేష స్పందన కలిగింది. అలాగే, రంగస్థలం సినిమాలో జిల్ జిల్ జిగేల్ రాజా పాటతో గుర్తింపు పొందిన గంటల వెంకటలక్ష్మిని సత్కరించారు. ఆపాటను ఆమె ఆలపించి అందరికి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా ఆ అవకాశం ఎలా లభించిందో వివరించారు. బుర్ర కథల యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. విశాఖపట్నంకు చెందిన, జూనియర్ రాజుబాబు, కామెడీ షో అందరినీ ఆకట్టుకుంది. సుమారు రెండున్నర గంటల పాటు ఏకదాటిగా సాగిన, లాఫింగ్ క్లబ్ కార్యక్రమానికి, పట్టణం నలుమూలల నుండి వందలాది మంది హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర, కార్యదర్శి గొల్లపూడి చంద్రశేఖర్, తదితరులు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మళ్ల సూరిబాబు, వినకోట బుచ్చిరాజు, గంగాధర్, ఎఫ్‌ఎంబాబాయ్, దాడి త్రినాధ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజశేఖరరెడ్డి

### అన్నంరెడ్డి అదీప్‌రాజ్


రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైసీపీ నేతలు

సబ్బవరం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజశేఖరరెడ్డి అని అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో దివంగత రాజశేఖరరెడ్డి 69వ జయంతి సందర్భంగా పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్, కొటాన రాము ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. మూడు రోడ్ల కూడలిలో ఉన్న రాజశేఖర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఆనాడు రాజశేఖరరెడ్డి అధికారంలో వున్నప్పుడు పార్టీకలు అతీతంగా పరిపాలిం చారన్నారు. వృద్ధాప్య పింఛన్లు, రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేశారని, విద్యార్ధులకు ఫీజులు లేకుండా చేశారని, అలాంటి మహానుభావుడను మరువలేమని, పేదల గుండెల్లో కొలువైన రాజశేఖర్‌రెరడ్డిని మరిచిపోకూడదన్నారు. రానున్నది రాజన్న రాజ్యం వస్తుందన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో విశాఖ బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము, అధికార ప్రతినిధి వనం అచ్చింనాయుడు, తుంపాల అప్పారావు, కొటాన వెంకటరమణ, మండల సేవాదళ్ అధ్య క్షుడు టి.శేఖర్, పరవాడ రమణ, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంతో
READY TO OCCUPY FLATS
విశాఖపట్నం, బౌడారా రోడ్డులో మనోరమా థియేటర్ ప్రక్కన ప్రధానమంత్రి ఆవాసయోజన పథకంతో, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్‌తో గల ఫ్లాటు 2.67 లక్షల సబ్సిడీతో లభించును. సొంతగృహం లేనివారు మాత్రమే అర్హులు. కావలసిన వారు పరిశీలించి బుక్ చేసుకోగలరు.
STC PVT. LTD.
Visakhapatnam.
63010 38815
63010 31410
86889 26966
0891-2722459

## అప్పన్నహుండీ లెక్కింపు

# 58 లక్షల ఆదాయం



సింహాచలం : శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం సింహగిరిపై సింహాచల దేవస్థాన ఈ ఓ కె .రామచంద్రమోహన్ పర్యవేక్షణలో జరిగింది ఈ లెక్కింపు కార్యక్రమంలో 14 రోజులకు గాను నగదు 58 లక్షల 27 వేల 649 రూపాయలు సమకూరగా బంగారం 0.040 .065 గ్రాములు, వెండి 5 .600 .000 గ్రాములు సమకూరగా విదేశీ కరెన్సీ రూపంలో బి సి ఈ 5 యూరోస్ ,యూ ఎస్ ఏ 70 డాలర్లు ,సౌదీ 101 రియాద్స్ , యూఏఈ 5దీరామ్స్, మలేషియా 9 ఆర్ ఎం,కతర్ సెంట్రల్ బ్యాంక్ 11 రియాద్స్ భక్తులు సమర్పిం చారు ఈ లెక్కింపు కార్యక్రమంలో సింహాచల దేవస్థాన సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవ సభ్యులు ఈ లెక్కింపు కార్యక్రమంలో జరిగింది.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి



భీమునిపట్నం : రాష్ట్ర ప్రభు త్వం మధ్యాహ్నం బోజన పథ కాన్ని స్వచ్ఛందలకు అప్ప జెప్పి అందులో వున్న వంట కార్మికులను ఇంటికి పంపాలని చూడటం అన్యాయం అని సిఐ టియూ డివిజన్ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్.మూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఇచ్చినా ఇవ్వక పోయినా అప్పో- సప్పో చేసి పుస్తెలు తాడులు నగదుకు తాకట్టు పెట్టి,వడ్డీలకు అప్పు లు తెచ్చి విజయవంతంగా బోజన పథకాన్ని అమలు చేస్తున్న కార్మికులను రక్షించి, వారికి జీతాలు పెంచాల్సింది పోయి సెప్టెంబర్ 16 నుండి బోజన పథకం వర్కర్స్ను నిలుపదల చేయాలని జీ వో జారీ చెయడం దుర్మార్గపు చర్య అని దీనిని వెంటనే వెనుకకు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక తహ సీల్దార్ కార్యా లయం సిఐటియూ ఆద్వర్యంలో కార్మి కులు దర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

## జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం

భీమునిపట్నం : భీమిలి డివిజన్ 23 వార్డ్ గొల్లలపాలెం లో సి.సి.రోడ్స్ ,పైలెట్ వాటర్ స్కీమ్, శాశ్వత అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయా లని, అలాగే భీమిలి డివిజన్‌లో పారిశుద్ధ్యం మెరుగుపరచి మలేరియా, డెంగ్యూ వ్యాధు లు ప్రబల కుండా తగిన చర్యలు తీసుకోవాలని అలాగే 14 వ వార్డ్ నుండి 27 వ వార్డ్ వరకూ స్మశాన వాటికులకు మౌలిక వసతులు కలిపిం చాలని మొదలగు అంశాలపై జోనల్ కమిషనర్ పి.దుర్గా ప్రసాద్‌కు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు వినతి పత్రం అంద జేశారు. ఇందులో ఉపాధ్య క్షులు పి.యోగి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కె నాగరాజు, మారోజు సంజీవ్, జి.పోలిరాజు, కె.అప్పలనాయుడు, దాసరి వెంకటేష్, ఎస్.సూర్య నారా యణ, వి.పోతురాజు తది తరులు పాల్గొన్నారు.

## అనాథలకు సేవ చేయడంలోనే తృప్తి

భీమునిపట్నం : అనాథ లకు సేవ చేయడంలోనే తృప్తి కలుగుతుందని వాటర్ డిస్ట్రిబ్యూటర్ లక్ష్మణ్ అన్నారు. తన పెళ్లి రోజు సందర్భంగా నవజీవన్ ఆశ్రమం లో పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పెళ్ళిరోజు ఈవిధంగా చేసు కోవడం చాలా ఆనం దంగా ఉందని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి,మోహిత్ రెడ్డి, చిన్నారావు,ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం (ప్రజావాణి 314 దరఖాస్తులు)



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పిం చారు. సోమవారం మీ కోసం కార్య క్రమానికి 314 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్-2 డా.సిరి, డిఆర్ఓ చంద్రశేఖరరెడ్డి, మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివా దాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబం ధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్‌కు 15 ఫోన్‌కాల్స్**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫోన్ కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించు కున్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఫోన్‌కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులను ఫోన్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పార్మాసిటీలో ఉద్యోగాలు కోసం

### కలెక్టర్‌కు వినతిపత్రము



పరవాడ: పరవాడ మండలము ముత్యాలమ్మ పాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులు పార్మా సిటీలో ఉద్యోగాలు కోరుతూ సోమవారము జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైయస్‌అర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్ధి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాధ్, పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్, బొంది అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంపద కేంద్రాలు త్వరితగతిన పూర్తి చేయాలి

నర్సీపట్నం : చెత్త సంపద తయారీ కేంద్రాలు త్వరితగతిన పూర్తి చేయాలని డిఎల్‌పిఒ శిరిషారాణి ఆదేశించారు. సోమవారం మండలంలోని వేములపూడి పంచాయతీ పంచాయతీ పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యంతో కలిసి చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లాలో ఇప్పటికే 125 సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభిం చామన్నారు. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ప్రారం భం కాని కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

## విద్యార్ధులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు పంపిణీ



భీమునిపట్నం : స్థానిక సన్ స్కూల్ మే లో నిర్వహించిన ఉచిత కంప్యూటర్ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యా ర్ధులకు సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు మెమెంటోలు సర్టిఫికేట్ లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నేటి విద్యార్ధులు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలని ముఖ్యంగా కంప్యూటర్ రంగంలో నిష్ణాతులు కావాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం అసిస్టెంట్ ప్రొఫెసెర్ బి.శివ జ్యోతి, సన్‌స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణను తక్షణమే నిలిపివేయాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న మాధవధార గ్రామ ప్రజలు

మాధవధార : మాధవధార ప్రాంతంలో రోడ్డు విస్తరణను తక్షణమే నిలిపివేయ్యాలని శ్రీ మాధవ యువజన సమాజం అద్వర్యంలో ఉత్తర నియోజక వర్గం శాసన సభ్యులు పి.విష్ణు కుమార్‌కు సోమ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివిఎంసి అధికారులతో మాట్లాడి రోడ్డు విస్తరణను నిలిపివేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. 39వ వార్డు ప్రజలు ఇబ్బందు లకు గురవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఇక్కడి ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా సమస్యను పరిష్కారించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాధవధార ప్రాంతం అతి పురతనమైనదని ఈ ప్రాంతంలో కుంచమాంబ, కొత్తమహలక్ష్మి అమ్మవారి ఆలయాలు ఉన్నాయని అన్నారు. ఈ రోడ్డు విస్తరణ వల్ల ఆలయాలకు అంటకం కలుగుతుందని తెలి పారు. ప్రజల ఆర్థిక సహాయంతో ఈ ఆలయాలను నిర్మించు కున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవధార గ్రామ ప్రజలు సనపల స్వామిబాబు, సనపల వర ప్రసాద్, వావిలపల్లి ప్రసాద్, శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్ష, కార్యదర్శి భగవతి శ్రీరామూర్తి, సనపల అప్పలస్వామి, నంబాళ్ళ ఈశ్వరరావు, మెట్ట గంగాధర్‌రావు, నంబాళ్ళ వదంతరావు, నంబాళ్ళ సురేష్, తది తరులు పాల్గొన్నారు.

## 21 లక్షల మండల పరిషత్ నిధులతో షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేసిన ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు



సబ్బవరం: మండల కేంద్రంలో పంచాయితీ ఆఫీసు దరి సోమవారం 21 లక్షల మండల పరిషత్ నిధులతో షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎంపీపీ గొర్లె ఉమా మహేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమానికి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొర్లె ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి కార్య క్రమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొటాన కోటయ్య, కర్రిబాబు, గండి రవి, కల్యాణ్, తుంపాల అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**DOCUMENT MISSING**
My Sk.A.Farzana I lost my Original sale document No: 3431 of 2006 along with Karur Vysya Bank Pass book. If anyone finds it please Contact No: 9492545086
Sk. A. Farzana, D.No.7-12-41, Old Gajuwaka, Vizag.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: వచ్చే ఆరునెలల్లో నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమం లోపల జిల్లాలో అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలు చేయడం జరుగుతుందని రెండురోజులు గ్రామదర్శిని పర్యటన వుంటుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అటవీశాఖ రూపొందించిన 2050 నాటికి ప్రపంచంలో అత్యున్నత ప్రమాణాల రాష్ట్రం బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 9న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా అరకు సందర్శించనున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.
**M.O.P.1002/2017**
**Between:**
**Thota Prabhakar ...Petitioner**
**And:**
**V.Sekhar Babu & 2 others ...Respondents**
**NOTICE TO RESPONDENT NO.1**
**V.Sekhar Babu, S/o.Satyarao, Hindu, aged not known, but major, R/o.D.No.36-72-5, Reddy Kancharapalem, Visakhapatnam.**
**(Driver of the Lorry bearing No.AP 26TT 7575 2010)**
The notice that the above M.O.P. filed by the petitioner for claiming compensation. The same stood posted to On: **20-07-2018** for your appearance on that day you should attend the court in person or through Advocate at about **10-30A.M** failing which the matter will be decided in your absence.
**Advocate for the petitioner**
**S.N.K.Mahanthi,**
**O.Varalakshmi**
**Advocates,**
**Plot.2, City View Apartments**
**Ramnagar, Visakhapatnam.**
**Ph:2525100**
Visakhapatnam,
Date : 01-07-2018

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.
**M.O.P.1001/2017**
**Between:**
**Ch.Venkatarao ...Petitioner**
**And:**
**V.Sekhar Babu & 2 others ...Respondents**
**NOTICE TO RESPONDENT NO.1**
**V.Sekhar Babu, S/o.Satyarao, Hindu, aged not known, but major, R/o.D.No.36-72-5, Reddy Kancharapalem, Visakhapatnam.**
**(Driver of the Lorry bearing No.AP 26TT 7575 2010)**
The notice that the above M.O.P. filed by the petitioner for claiming compensation. The same stood posted to On: **20-07-2018** for your appearance on that day you should attend the court in person or through Advocate at about **10-30A.M** failing which the matter will be decided in your absence.
**Advocate for the petitioner**
**S.N.K.Mahanthi,**
**O.Varalakshmi**
**Advocates,**
**Plot.2, City View Apartments**
**Ramnagar, Visakhapatnam.**
**Ph:2525100**
Visakhapatnam,
Date:01-07-2018

# ఆరోగ్యం అందరికీ అందుబాటులో ఉండాలి
## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి
### స్పీకర్ కోడెల శివప్రసాద్



పెద్దాపురం: రాష్ట్ర ప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చి ఆరోగ్యవంతులుగా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం పెద్దాపురం మండలం పునిమేరు గ్రామంలో రూ. 1.18 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో పలు ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేసిందన్నారు. రాష్ట్రంలో తూర్పుగోదావరి జిల్లా అత్యంత కీకమైనదని ఇక్కడ గెలిచిన పార్టీలు అధికారంలోకి వస్తాయన్న సెంటిమెంట్ ఉందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే తమ పదవిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని పార్టీని గెలిపించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు తోట నరశింహం మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్ర భవనాన్ని కోడెల శివప్రసాద్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అమరావతిలో శాసనసభ కార్యాలయం నిర్మాణానికి కోడెల ప్రధాన కారకులన్నారు. హోం మంత్రి ఉపముఖ్యమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు, కలెక్టర్ కార్తికేయ మిశ్ర, ఆర్డివో, ఎంఆర్ఓ, డిఎస్‌పి సిహెచ్ రామారావు, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణభగవాన్, జడ్‌పిటిసి శివనాగరాజు, ఇఒపిఆర్‌డి హేమమహేశ్వరి, డిపిఆర్ఓ ప్రాన్సిస్, ఎంపిటిసి తుమ్మల అరుణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక విద్యా అడ్వాన్సు సప్లమెంటరీ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు

**– జూలై 11 నుండి 21 వరకు పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు**

**–ఎటువంటి విమర్శలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహించాలి**

**– జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం : ఈ నెల 11 నుండి 21 వరకు జరుగనున్న పదోతరగతి, ఇంటర్మీడియట్ సార్వత్రిక విద్యా అడ్వాన్సు సప్లమెంటరీ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం తన చాంబరులో విద్య, రెవిన్యూ, పోలీస్, వైద్య, ఆరోగ్యం, రవాణా, ఎ.పి.ఎస్.ఆర్.టిసి, జివిఎంసి తదితర అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లనుశ్రీన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు జరిగే ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని బాధ్యతలు ఆయా కేంద్రాల ఇన్‌చార్జిలకు అప్పగించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాకారిని ఆదేశించారు. అన్ని కేంద్రాలవద్ద మెడికల్ బృందాలను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలు ముందుగానే ఆయా కేంద్రాలకు చేరే విధంగా ప్రత్యేక రూట్‌మ్యాప్‌లో పోలీస్ ఎస్కార్టుతో సురక్షితంగా కేంద్రాలకు చేర్చాలని ఆదేశించారు. ప్లైయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు పరీక్షల సమయంలో పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీచేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో చేరుకొనే విధంగా అన్ని కేంద్రాలకు ఆర్.టిసి. బస్సులను నడపాలన్నారు. ఏరోజుకారోజు పరీక్షలు అయిన వెంటనే జవాబు పత్రాలను రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించే ఏర్పాట్లు చేయాలని పోస్టల్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి బి. లింగేశ్వరరెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమేష్ మరియు పోలీస్, రవాణా, ఆర్‌టిసి, విద్యుత్ తదితరు శాఖల అధికారలు పాల్గొన్నారు

# ఏకకాల ఎన్నికల నిర్వాహణకు వ్యతిరేకం

యానాం: పార్లమెంట్, అసెంబ్లీకి ఏకకాలంలో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించడానికి తమ ప్రభుత్వం వ్యతిరేకమని పుదచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి తెలిపారు. దేశంలోని బిజెపి కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలతోపాటు దేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అభిప్రాయ సేకరణ మొదలుపెట్టిన నేపథ్యంలో సిఎం తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పుదుచ్చేరి ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఇది ఎంతమాత్రం సాధ్యంకాదన్నారు.

# ఖాళీ పోస్టులను భర్తీచేయాలి
## నిరుద్యోగ యువత వినతి

యానాం : వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను తక్షణం భర్తీచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని స్థానిక పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు నిరుద్యోగ యువత ఒక వినతి పత్రంలో డిమాండ్ చేశారు. 2006 నుండి 2016 వరకు వివిధ శాఖలలో మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ తహశీల్దార్, ఎస్ఐ. కానిస్టేబుల్స్, ఎల్‌డిసి, యుడిసి, విఎఒ, కోపరేటివ్ క్లర్క్, లైబ్రరియన్, స్టెనోగ్రాఫర్స్ వివిధ పాఠశాలోని టీచర్ పోస్టులను తక్షణం భర్తీచేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫాక్స్ ద్వారా వినతిపత్రం పంపినట్లు తెలిపారు.

# వెలవెలబోతున్న ప్రజావాణి

ఆలమూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన లేక వెలవెల బోయింది. మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వృద్ధాప్య పెన్షన్లు కోరుతూ-2, వితంతు పెన్షను కోరుతూ-1, ఒంటరిమహిళ పెన్షను కోరుతూ -1 అర్జీ మాత్రమే అందాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.పద్మావతి, ఎంపిడిఓ ఎమ్.వి.రమణారావు, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, మండల ఇంజనీరింగ్ అధికారులు బి.రంగనాయకులు, హౌసింగ్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈలు ఎస్.జేజిబాబు, ఎమ్. పోసమ్మ, ఏఓ కె.వి.ఎన్. రమేష్ కుమార్, ఏపిఓ ఎ.వి. రామారావు, ఏపిఎమ్ ఏనుగు సాంబశివరావు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన వైయస్ఆర్ సిపి నేత బొత్స కుటుంబ సభ్యులు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని వైయస్ఆర్ సిపి సీనియర్ నేత బొత్స.సత్యనారాయణ కుటుంబ సభ్యులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఈవో ఎమ్.జితేంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందించిన అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందజేశారు.

## నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళము

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి తూ.గో.జిల్లా మండపేట గ్రామానికి చెందిన ఐ.సత్యనారాయణ మూర్తి రూ.లక్ష విరాళమును ఈవో ఎమ్.జితేంద్రకు అందజేశారు. దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మే 6వ తేదీన ఐ.సత్యనారాయణమూర్తి, ఉషారాణి పేర్ల మీద నిత్య అన్నదానం జరిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ ఐవి.రోహిత్, ట్రస్టీలు అవసరాల.వీర్రాజు,కొత్త.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెడిసెన్ ర్యాంకుల జాబితా విడుదల

యానాం : ఆల్ ఇండియా నీట్ అర్హత మార్కుల ప్రాతిపదికగా పుదుచ్చేరి సెంటాక్ కమిటీ అభ్యర్థుల ర్యాంకులను ప్రకటించింది. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు ఒక ప్రభుత్వ మూడు ప్రైవేట్ వైద్య కళాశాలలకు ఎంపికైనవారి జాబితా విడుదలచేసింది. జాబితాను నీట్ మెరిట్ రిజర్వేషన్ల అర్హత అధారంగా నిర్ధారించామని కో ఆర్డినేటర్ పి.టి. రుద్రగౌడ తెలిపారు. కిమ్స్ వైద్య కళాశాలలోని కొన్ని యాజమాన్య కోటా సీట్లు మైనారిటీ విద్యార్థులతో, శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాల సీట్లు తెలుగు మైనార్టీ విద్యార్థులతో భర్తీ చేయాలని సూచించారు. మిగిలిన సీట్లను రెండవ విడతలో భర్తీ చేస్తామన్నారు. సెంటాక్ కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన అభ్యర్థులంతా ఈ నెల 14న సాయంత్రం 5 గంటలలోగా నగదు చెల్లించాలని కోరారు.

**స్థానిక విద్యార్థులకు తీవ్ర అన్యాయం**

సెంటాక్ కమిటీ నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియలో యానాం కళాశాలలో చదివిన విద్యార్థులకు ఈ యేడాది తీవ్ర అన్యాయం జరిగిందని విద్యార్థులతల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. జనాభా ప్రాతిపదికన యానాంకు 4 సీట్లు కేటాయించవలసి ఉండగా మూడు సీట్లు మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు. యానాంలో తల్లిదండ్రులు నివసిస్తుండగా ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడ వంటి నగరాలలో చదివిన విద్యార్థులకు స్థానిక కోటాలో సీట్లు కల్పించడం దారణం అన్నారు. ఈ సీట్లు కేటాయింపులో జరిగిన అన్యాయంపై కోర్టును ఆశ్రయిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు స్పష్టంచేశారు.

# ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు 3,500 నోటు పుస్తకాలు పంపిణీ



ఆలమూరు : మండల పరిధి స్పెషల్ పాఠశాలలోని ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు మండల ఎస్.సి., ఎస్.టి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.25వేలు విలువ చేసే 3,500 నోటు పుస్తకాలను పంపిణీ చేసారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముందుగా అసోసియేషన్ ముఖ్య ప్రతినిధి స్థానిక ఏరియా వెటర్నరీ హాస్పటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ ఓ.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. విద్యార్థుల విద్యాభివృద్ధికి నిర్వహిస్తున్న అంబేద్కర్ పాఠశాలలు ఏర్పాటు, ఉపాధికి చేస్తున్న కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎమ్.వి. రమణారావు, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఎంఈఓ ఎన్.రామ చంద్ర రావు, విశ్రాంత ఉపాధ్యాయులు జిల్లేళ్ల ఏసురాజు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, ఉపాధ్యాయ సంఘ నాయకులు కె.వి.ఆర్. బాపూజీ, ఎమ్.రాజగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా మరియు అంటువ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లాలో డెంగ్యూ, మలేరియా మరియు అంటువ్యాధులు ప్రబలకుండా ఏజెన్సీ ప్రాంతంలో మరియు పట్టణ ప్రాంతాల్లో చర్యలు తీసుకొనడం జరుగుతున్నది. విశాఖపట్నంలో 20 మొబైల్ మెడికల్ డెంగ్యూ క్లినిక్లను ఏర్పాటుచేసి ప్రతీ దినం అన్ని వార్డులను సందర్శించి అవగాహన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయడం జరుగుతుంది. వ్యాధికి కారణమైన దోమల బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడమైనది. అన్ని వార్డులలో యాంటీ లార్వా ఆపరేషన్‌లు చేయడం జరుగుతున్నది. ప్రజలు తప్పనిసరిగా దోమతెరలు వాడాలన్నారు. వివిధ వార్డులలో జ్వరపీడితులను గుర్తించి రక్తపరీక్షలు చేయగా ఏ విధమైన మలేరియా లేదని నిర్ధారించి చికిత్స చేయడం జరిగింది. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా డెంగ్యూ స్క్రీనింగ్ పరీక్షలు, చికిత్స అందించడం జరుగుతుంది. జిల్లాలోని కింగ్‌జార్జి ఆసుపత్రి మరియు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో మాత్రమే డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు జరుగుతుంది.

విశాఖ నగరంలో డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు నివారణ కొరకు గ్రూప్ మీటింగ్‌లు ఏర్పాటుచేసి కరపత్రాలు పంచి వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం పర్యవేక్షణకొరకు ఏడుగురు జిల్లాస్థాయి అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నట్లుగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారులు తెలియజేశారు

# ఉపాధ్యాయుల పట్ల  డి ఇ ఓ అబ్రహం నిర్లక్ష్యం...
## మైదాన ప్రాంత ఉపాధ్యాయులను రిలీజ్ చేయాలని ఉపాధ్యాయుల దీక్షలు

కాకినాడ:తూర్పు గోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మైదాన ప్రాంతాలకు చెందిన 203 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరికీ 2017లో మైదాన ప్రాంతాల్లో బదిలీచేస్తూ జిఓ ను ప్రభుత్వం విడుదల చేసింది. అయినా ఉపాధ్యాయులను రిలీజ్ చేయకుండా ఏడాదిపాటు ఇబ్బందులకు గురిచేస్తోంది. సంబంధం లేని, అలవాటు లేని ప్రాంతాలకు వెళ్లడం, వారంతా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక పక్క గిరిజన భాష అర్థంకాక, పిల్లలతో మమేకమవ్వలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వరదల సమయంలో ఆయా గాట్ల వద్ద ప్రయాణాలు చేస్తూ అనేక ప్రమాదాల బారి నుంచి తప్పించుకుని నిత్యం భయం గుప్పెట్లో బతుకుతున్నారు. ఒక టీచర్ కుటుంబంతో సహా ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లిన కొద్దీ రోజులకే టీచర్ తల్లి విష జ్వరంతో చనిపోయారు. మరో మహిళా టీచర్ గర్భిణి. ఆ సమయంలోనూ సరైన మార్గం లేక 5 కిలోమీటర్ల నడిచి స్కూళ్లకు వెళ్లే వారు. సరైన వసతులూ సౌకర్యాలూ లేక మార్గమధ్యలోనే ఏడో నెలలోనే ఆమెకు డెలివరీ అయిపోయింది. ఇంకో టీచర్ పాము కాటుకు గురయ్యారు. మహిళా టీచర్లు స్కూళ్లకు వెళ్లే మార్గమధ్యలో ఏమీ దొరకక సెక్యూరిటీ లేక నిత్యం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. స్పౌజ్ కు అప్లై చేసుకున్న టీచర్లనూ ట్రాన్సఫర్ చేయకుండా చాలా ఇబ్బంది పెడుతున్నారు. మళ్లీ స్పౌజ్ అప్లయ్ చేసుకోవాలంటే ఎనిమిదేళ్ళ పడుతుంది. వేర్వేరు ప్రాంతాల్లో భార్యభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తూ ఒంటరిగా బతకాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. అంతేగాక జిఓ 3 కివిరుద్ధంగా మైదాన ప్రాంతాలకు చెందిన టీచర్లతో ఉద్యోగాలు చేయిస్తూ స్థానికంగా ర్యాజ పూర్తి చేసుకున్న గిరిజన అభ్యర్థులకు అన్యాయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యాన ర్యాజూ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు రిలే నిరాహార దీక్షలకు దిగారు. దీక్షలు సోమవారం 22వ రోజుకు చేరుకున్నాయి. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. దీక్షలకు పలు యూనియన్ నాయకులు సంఘీభావం తెలుపుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక ర్యాజ నిర్వహించి స్థానికంగా ఉన్నవారికి ఉద్యోగాలిచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకూ ఆందోళన విరమించేది లేదంటూ హెచ్చరిస్తున్నారు. ఉపాధ్యాయుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎజెన్సీ ప్రాంతంలోని వారిని రిలీస్ చేయాలని కోరారు

ఆ ఉపాధ్యాయులది మైదాన ప్రాంతం. ప్రస్తుతం ఏజెన్సీలో పనిచేస్తున్నారు. మూడేళ్లక్రితం మూడు నెలలు పనిచేయండి చాలు బదిలీ చేసేస్తామని తీసుకెళ్లారు. తర్వాత బదిలీ మాటే మరిచారు. పోరాటాలు చేయగా మైదాన ప్రాంతాలకు బదిలీ చేస్తున్నట్లు 2017లో జిఓ ఇచ్చారు. అయినా టీచర్లను వదలకుండా ఏడాది నుంచి డిప్యూటేషన్ పై ఏజెన్సీలోనే పనిచేయిస్తున్నారు. కుటుంబాలు ఇక్కడ.. ఉద్యోగం అక్కడ అన్న చందంగా టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంకెంత కాలం తమను ఇబ్బంది పెడతారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తమను ఏజెన్సీ నుంచి వెంటనే మైదాన ప్రాంతాలకు బదిలీ చేయాలని 19 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు.

**సమస్య పరిష్కారంపై నిర్లక్ష్యం తగదు**

19 రోజులుగా మైదానప్రాంత ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని రిలేనిరాహార దీక్షలు చేస్తున్నా సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదే అంశం పై పశ్చిమగోదావరి జిల్లాలో అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. మన జిల్లాలో అధికారులు వెంటనే స్పందించాలి.

*- కామేశ్వరరావు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి, కాకినాడ.*

**జిఓ ఇచ్చి రిలీవ్ చేయకపోవడం అన్యాయం**

ప్రభుత్వం గతేడాది ఏప్రిల్ 20న జిఓ ఇచ్చింది. అన్ని జిల్లాల్లోనూ ఏజెన్సీలో పనిచేస్తున్న మైదానప్రాంత ఉపాధ్యాయులను రిలీవ్ చేశారు. తూర్పుగోదావరిలో ఇప్పటికీ రిలీవ్ చేయలేదు. చాలా బాధాకరం. చాలాసార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవడం అన్యాయం.

*- గుమ్మడి వెంకటరమణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, కాకినాడ*

**తక్షణమే రిలీవ్ చేయాలి**

ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న మైదానప్రాంత ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలి. ఆ ఖాళీల్లో విద్యార్థులకు నష్టం లేకుండా ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారిని స్పెషల్ విద్యావాలంటీర్లుగా నియమిస్తే ఉపాధి కల్పించినట్లు అవుతుంది.

*- గంటా సూర్యచంద్రరావు, యుటిఎఫ్, మండల ప్రధాన కార్యదర్శి, ఐ.పోలవరం*

**డిప్యూటేషన్ పై ఇంకెన్నాళ్లు?**

ఇంకా ఎన్నాళ్లు ఇలా డిప్యూటేషన్ పై పనిచేయాలి. చాలా ఇబ్బంది పడుతున్నాం. కుటుంబాలను వదిలి దూరంగా ఉంటున్నాం. 203 మందిని ఒకేసారి రిలీవ్ చేయలి అధికారులు వెంటనే స్పందించాలి.

*- బి.జగన్నాథరాజు, ఉపాధ్యాయుడు, ఐ.పోలవరం.*

**మూడు నెలలు కాస్త మూడేళ్లయ్యింది**

మూడు నెలల మాత్రమే పనిచేయండి తర్వాత మీ ప్రాంతాలకు పంపించేస్తామని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చారు. ఇప్పుడు మూడేళ్లయ్యింది. ఏడాదిక్రితం జిఓ వచ్చినా ఇప్పటి వరకు రిలీవ్ చేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే రిలీజ్ చేయాలి.

*- బి.ఆర్.ఎల్. సత్య శ్రీనివాస్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి, అంబాజీపేట.*

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దేవరాపల్లి : రోడ్డు ప్రమాదంలో దేవరాపల్లికి చెందిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందడంతో దేవరాపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటన కె .కోటపాడు మండలం వారడా సమీపంలొ సోమవారం జరిగింది. దినికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరపల్లికి చెందిన బయలపూడి సన్యసి నాయిడు(43 ) దేవరాపల్లి నుంచి కోటపాడు మండలంలోని సంత పాలానికి కూరగాయలు పట్టుకెళ్లి సంతలో అమ్మి తిరిగి వస్తున్న మార్గంలో ఎదురుగా వస్తున్న దేవరాపల్లి -అనకాపల్లి బసును బలంగా ద్విచక్ర వాహనంతో ఢీకొట్టాడు. దింతో నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని కోడూరు పోలీసులు పరిశిలించి కేసు నమోదు చూసి దర్యప్తు చేస్తున్నారు.

## సమస్యలు సత్వరం పరిష్కరించడండి: అడ్మిన్ ఎస్పీ రవిశంకరరెడ్డి



కాకినాడ : గ్రీవెన్స్ సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా అధికారులకు అడ్మిన్ ఎస్పీ రవిశంకరరెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసుకార్యాలయంలో అడ్మిన్ ఎస్పీ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించారు.సుమారు33 మంది అర్జీదారులు తమ గోడు విన్నవించుకున్నారు.వచ్చే సోమవారం యధావిధిగా గ్రీవెన్స్ న్విహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌బి. డిఎస్పీ .ఎస్.మురళిమోహన్ పాల్గొన్నారు.

# పాత్ర కోసం పరిశోధన



దివంగత అందాల నటి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ ధడక్ చిత్రం ద్వారా వెండితెరపై అరంగేట్రం చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ మధ్యలోనే తల్లి అకాల మరణం పొందడం జాన్వీకపూర్‌ను ఎంతగానో కలచివేసింది. అయినా మనోధైర్యాన్ని ప్రోగుచేసుకొని తిరిగి షూటింగ్‌లో పాల్గొంది. ధడక్ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికమైన అంశాల్ని వెల్లడించింది జాన్వీకపూర్.

ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుంచే నాకు సినిమాలపై ఆసక్తి ఉండేది. స్కూల్లో చిన్న చిన్న గెటప్స్‌లో స్నేహితుల్ని ఆశ్చర్యపరిచేదాన్ని. సినిమాలు చూసినప్పుడు నాకు నచ్చిన పాత్రల్ని అనుకరించడానికి ప్రయత్నం చేసేదాన్ని. సినిమాలపై ఆసక్తి ఉందని చెప్పగానే అమ్మ తొలుత వారించినా ఆ తర్వాత ప్రోత్సహించింది. నటనకు సంబంధించిన ఎన్నో విషయాల్ని తెలియజెప్పింది. మేము సుఖంగా ఉండాలని, జీవితంలో వృద్ధిలోకి రావాలని అమ్మ ఎంతగానో తపించేది అని భావోద్వేగానికి గురైంది జాన్వీ. ధడక్ సినిమా అనుభవాల గురించి చెబుతూ రాజస్థానీ నేపథ్యంలో జరిగే కథ ఇది.

అక్కడి ఆచార వ్యవహారాల గురించి ఎంతగానో పరిశోధన చేశా. రాజస్థానీల యాస అయిన మెవరిని ప్రత్యేకంగా సాధన చేశాను. అక్కడి ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి వేషభాషల గురించి తెలుసుకున్నా. అందుకే నా పాత్రలో పరకాయ ప్రవేశం చేయగలిగాను. నాకు నటనతో పాటు రచన చాలా ఇష్టం. అలాగే చరిత్ర గురించి కూడా తెలుసుకుంటుంటాను అని చెప్పింది జాన్వీకపూర్.

# చిత్రభాను

## అంతకుమించి ఏం జరిగింది?

జై, రష్మీగౌతమ్ జంటగా నటిస్తున్న చిత్రం అంతకుమించి. జానీ దర్శకుడు. సతీష్‌గాజుల, ఏ. పద్మనాభరెడ్డి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సుకుమార్ విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తున్నది. సినిమా చూడాలనే ఉత్కంఠను కలిగిస్తున్నది. ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి అని పేర్కొన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ హారర్ అంశాలతో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇది. ఓ ప్రేమజంటకు ఎదురైన అనూహ్య మలుపులతో థ్రిల్లింగ్‌గా సాగుతుంది.

సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసి విడుదల తేదీని ప్రకటిస్తాం అని తెలిపారు. దర్శకుడిగా తన తొలి చిత్రమిదని, గతంలో తెలుగు తెరపై వచ్చిన హారర్ సినిమాలకు భిన్నంగా ఉంటుందని, ట్రైలర్‌ను సుకుమార్ విడుదలచేయడం ఆనందంగా ఉందని జానీ



చెప్పారు. ఈ సినిమాలో తాను మధ్యతరగతి యువకుడి పాత్రలో కనిపిస్తానని, తన పాత్ర చిత్రణ సహజంగా ఉంటుందని హీరో జై చెప్పారు. సూర్య, మధునందన్, రవిప్రకాష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సునీల్ కశ్యప్, కెమెరా:బాల్‌రెడ్డి.



## ముప్ఫై కథల్ని తిరస్కరించా!

ఆమె ఈ

సినిమాలకు తాను గుడ్‌బై చెప్పబోతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని చెబుతున్నది హన్సిక. మనసుకు నచ్చిన కథలు లభించకే తాను విరామం తీసుకున్నానని అంటున్నది. తెలుగు, తమిళ భాషల్లో అగ్రకథానాయికల్లో ఒకరిగా పేరు తెచ్చుకుంది హన్సిక. ఏడాదికి నాలుగైదు సినిమాలు చేస్తూ బిజీగా ఉండే ఈ సొగసరి జోరు ప్రస్తుతం తగ్గింది. గత కొన్ని నెలలుగా హన్సిక కొత్త సినిమాలేవి అంగీకరించకపోవడంతో ఆమె సినిమాలకు దూరమవ్వబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అవకాశాలు రాకపోవడం, పరాజయాల కారణంగా నిర్ణయాన్ని తీసుకుందని చెబుతున్నారు. అయితే ఈ పుకార్లను ఖండించింది హన్సిక. ఈ మధ్యనే తన వద్దకు వచ్చిన 30కిపైగా సినిమాల్ని కథలు నచ్చక తిరస్కరించానని చెప్పింది. ఆమె మాట్లాడుతూ ఇండస్ట్రీలో అడుగుపెట్టి పదిహేనేళ్లు అవుతున్నది.ఈ ప్రయాణంలో గ్లామర్ డాల్, బబ్లీ గర్ల్ ఇమేజ్‌తో కూడిన పాత్రలు చేశాను. ఆ ముద్ర నుంచి దూరమవ్వాలనే ఆలోచనలో ఉన్నాను. ఇకపై నాలోని నటనాప్రతిభను సంతృప్తిపరిచే పాత్రలు చేయాలని నిర్ణయించుకున్నాను. ప్రస్తుతం అలాంటి కథల కోసమే అన్వేషిస్తున్నాను. కొత్త అవకాశాలు చాలా వస్తున్నాయి. కానీ అవేవి నా మనసుకు నచ్చడంలేదు. సినిమాప్రపంచంలో పడి వ్యక్తిగత ఆనందాల్ని చాలా త్యాగం చేశాను. ఈ విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాను.

నా అభిరుచులకు అనుగుణంగా ఇటీవలే కొత్త ఇంటిని నిర్మించుకున్నాను. నాకు ఎంతో ఇష్టమైన పెయింటింగ్ కోసం సమయాన్ని కేటాయించే అవకాశం దొరికింది. త్వరలో ఓ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నాను అని తెలిపింది. జీవిత కథల ట్రెండ్‌పై హన్సిక స్పందిస్తూ నటిగా శ్రీదేవి నాకు స్ఫూర్తి. సద్మా సినిమా చూసి ఆమెకు పెద్ద అభిమానిగా మారిపోయాను. అవకాశం వస్తే శ్రీదేవి జీవితకథలో నటించాలనుంది అని తెలిపింది.

## రహస్య శోధనలో..



మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం వైఫ్ ఆఫ్ రామ్. విజయ్ యెలకంటి దర్శకుడు. ఈ నెల 20న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ఇదొక సైకలాజికల్ ఇంటిలిజెంట్ థ్రిల్లర్. అనూహ్య మలుపులతో సాగుతుంది. ఒక ఎన్‌జీఓలో పనిచేసే దీక్ష అనే యువతి చుట్టూ కథ తిరుగుతుంది. ఆమె భర్త హత్యకు గురవుతాడు. ఆ రహస్యాన్ని ఛేదించే క్రమంలో ఆ యువతి ఎదుర్కొన్న భయానక పరిస్థితులేమిటన్నదే చిత్ర ఇతివృత్తం. ప్రతి సన్నివేశం ఉత్కంఠభరితంగా ఉంటూ ప్రేక్షకుల్ని థ్రిల్‌కు గురిచేస్తుంది అన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన లభిస్తున్నదని, మంచు లక్ష్మి కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచే చిత్రమిదని నిర్మాత తెలిపారు. సమ్రాట్‌రెడ్డి, ప్రియదర్శి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆదర్శ్ బాలకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సామల భార్గవ్, సంగీతం: రఘు దీక్షిత్, మాటలు: సందీప్‌రెడ్డి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, నిర్మాణం: పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్, నిర్మాతలు: టి.జి.విశ్వప్రసాద్, లక్ష్మి మంచు, రచన-దర్శకత్వం: విజయ్ యెలకంటి.

## గజదొంగగా సప్తగిరి



సప్తగిరి ఎక్స్‌ప్రెస్ సినిమాతో హీరోగా మారిన హాస్యనటుడు సప్తగిరి హీరోగా మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకురాబోతున్నాడు. డి.రామకృష్ణ దర్శకత్వం వహించనున్నారు. నందనందనా ప్రొడక్షన్స్ పతాకంపై శర్మ చుక్కా, యెడల నరేంద్ర, జీవీఎన్ రెడ్డి నిర్మించనున్న ఈ చిత్రానికి గజదొంగ అనే పేరును ఖరారు చేశారు. నిర్మాతలు మాట్లాడుతూ విభిన్నమైన కథతో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న చిత్రమిది. సప్తగిరి నుంచి ప్రేక్షకులు ఆశించే అంశాలన్నీ ఇందులో వుంటాయి. మహానటుడు ఎన్టీఆర్ నటించిన గజదొంగ చిత్రానికి దీనికి ఎలాంటి సంబంధం వుండదు. ఇందులో అసలు సిసలు దొంగల్ని దోచుకునే గజదొంగగా సప్తగిరి కనిపిస్తారు. గ్రామీణ, పట్టణ నేపథ్యంలో సాగే చిత్రమిది. ఆగస్టు మొదటి వారంలో చిత్రీకరణ మొదలుపెడతాం అన్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: ప్రవీణ్ వనమాలి, సంగీతం: బుల్గానిన్, మూలకథ, రచనా సహకారం: జీటీఆర్ మహేంద్ర.

## పంచభూతాలు ఆశీర్వదించాలి!

బెల్లంకొండ శ్రీనివాస్, పూజాహెగ్డే నాయకానాయికలుగా నటిస్తున్న తాజా చిత్రం సాక్ష్యం. శ్రీవాస్ దర్శకుడు. అభిషేక్ పిక్చర్స్ పతాకంపై అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. జూలై 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతాన్నందించిన ఈ చిత్ర గీతావిష్కరణ కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఘనంగా జరిగింది. ఈ చిత్ర ట్రైలర్‌ను, ఆడియో బిగ్ సీడీని టీఆర్ఎస్ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ ఎంతగానో కష్టపడి, ఇష్టపడి ఈ సినిమా చేశాను. నేను ఇంతకుముందు చేసిన ఐదు చిత్రాల అనుభవం ఈ సినిమా విషయంలో ఎంతగానో ఉపయోగపడింది. ఇప్పుడు ప్రేక్షకులు కొత్త కథల్ని ఇష్టపడుతున్నారు, నవ్యతకు పట్టం కడుతున్నారని తెలిసి ఈ సినిమా కోసం పంచభూతాలనే వైవిధ్యమైన



కాన్సెప్ట్‌ను ఎంచుకున్నాను. తెలుగు సినిమాలో ఈ పాయింట్ ఇంతవరకు రాలేదు. ఈ ప్రయాణంలో నాకు మంచి ఆలోచనలు రావడానికి పంచభూతాలు ఆశీర్వదించాయని భావిస్తున్నాను. పంచభూతాలు మన జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాలో కొన్ని యాక్షన్ ఎపిసోడ్స్ డిజైన్ చేశాం. ప్రేక్షకులకు అవి ఎంతగానో నచ్చుతాయి.



చొక్కాకుల వెంకటరావుకు సాదరంగా స్వాగతం పలికి పార్టీ కండువా వేస్తున్న అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. చిత్రంలో బోకం శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, కొయ్య ప్రసాద రెడ్డి, తదితరులు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

# అభివృద్ధిని విస్మరించాయి

### 'నవరత్నాలు'తోనే రాష్ట్రాభివృద్ధి .. రాష్ట్రానికి జగన్ సేవలు అవసరం

### జగన్ సమక్షంలో వైకాపాలో చేరిన చొక్కాకుల వెంకటరావు, బోకం శ్రీనివాస్



చొక్కాకుల వెంకటరావు సోదరుడు, అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవిందను పార్టీ కండువా వేసి వైకాపాలోకి స్వాగతిస్తున్న అధినేత జగన్ మోహన్ రెడ్డి.

విశాఖ సిటీ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాభివృద్ధిని తుంగలో తొక్కాయని, నాలుగు సంవత్సరలా పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో అంటకాగి రాష్ట్రాభివృద్ధిని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షమార్హుడు కాడని సోమవారం వైకాపాలో చేరిన చొక్కాకుల వెంకటరావు, బోకం శ్రీను పేర్కొన్నారు. నగర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ స్వతహాగా తాను వైఎస్సార్ అభిమానినని, వైఎస్ఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలలో తాను లబ్ధిపొందానని, ఆ చొరవతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి తన వంతు పార్టీకి సేవ చేశానని, పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధినేత జగన్‌మోహన్ రెడ్డి 2014 ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించి మహా విశాఖ నగర ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దించారని ఆయన గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో ఓటమి పాలైన తాను ఒకింత నిరాశతో పార్టీకి దూరంగా ఉన్నానని తెలియ జేశారు. అయితే జగన్ చేపట్టిన సంకల్ప యాత్ర పట్ల ఆకర్షితుడనై మనస్ఫూర్తిగా తన సహాయ సహకారాలను అందిస్తానని ఆయన అన్నారు. తనతో పాటు వైకాపాలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం కేంద్రంతో పొత్తుపెట్టుకున్న తెదేపా రాష్ట్రాభివృద్ధిని సాధిస్తానని, యువతకు ఉద్యోగాలిప్పిస్తానని చెప్పి రాష్ట్రాభివృద్ధిని మంటగలిపి ఇప్పుడు కేంద్రంలో భాజపా రాష్ట్రాన్ని మోసం చేసిందని దొంగాట ఆడుతున్నారని విమర్శించారు. వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి ఒక్కరే రాష్ట్రానిన నడిపింతగల ధీరుడని నొక్కి వక్కాణించారు. నవరత్నాలతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ దేశాన్ని నీటముంచిందని అన్నారు. హోదాకోసం, హక్కుల సాధన కోసం ముందునుంచి జగనన్న పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పుడిప్పుడే చంద్రబాబు రాష్ట్రానికి చేస్తున్న మోసాన్ని గ్రహించి చాలా మంది వైకాపాలో చేరడానికి సిద్ధమౌతున్నట్లు చెప్పారు. ఇది అందరికీ తెలిసిన విషయమేనన్నారు.

మరొక పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాస్ మాట్లాడుతూ రామన్న రాజ్యం రావడం అనేది కేవలం జగన్‌తోనే సాధ్యం, కాబట్టి వచ్చే ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేసి జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యపడుతుందని తెలిపారు. జగన్‌కు ఓటు వేయడం ద్వారా వైకాపాపట్ల మనకున్న కృతజ్ఞతను చాటుకుందామని బోకం శ్రీనివాస్ పేర్కొన్నారు.



ప్రముఖ వ్యాపారవేత్త బోకం శ్రీనివాస్‌కు వైకాపా కండువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి. చిత్రంలో చొక్కాకుల వెంకటరావు, కొయ్య ప్రసాదరెడ్డి తదితరులు



చొక్కాకుల వెంకటరావు నివాసం వద్ద ఆయనకు మద్దతు తెలియజేస్తున్న ఉత్తర నియోజకవర్గ వార్డుల ముఖ్య నాయకులు, అభిమానులు

### చొక్కాకుల రాకను స్వాగతిస్తున్నాం..

**- మళ్ళ విజయ్ ప్రసాద్**

చొక్కాకుల వెంకటరావు వైసీపీలోకి రావటాన్ని స్వాగతిస్తున్నామని పార్టీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్ అన్నారు. గతంలో వైసీపీకి సేవలు అందించి కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీని వీడటం జరిగిందన్నారు. అయితే జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర పట్ల ఆకర్షితులై, రాజన్న రాజ్యం వస్తుందనే ఆలోచనతో పార్టీకి చేదోడువాదోడుగా నిలిచేందుకు చొక్కాకుల వైసీపీలోకి రావడం శుభపరిణామని అన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీక ృష్ణ శ్రీనివాస్, అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 13న

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాక

- పలు అభివృద్ధి కార్యక్రమాకు శంకుస్థాపనలు
- విశాఖ వేదికగా 13 మేజర్ పోర్టు చైర్మన్ల సదస్సు

విశాఖపట్నం: పోలవరం పర్యటన కోసం వస్తున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విశాఖలో కూడా ఉపరితల, నౌకారవాణా శాఖల కార్యక్రమాలను సమీక్షించనున్నారు. ఈ నెల 13న జరగనున్న ఆయన కార్యక్రమాల వివరాలను పోర్టు చైర్మన్ ఎంటి. కృష్ణబాబు మీడియాకు తెలిపారు.

ఈనెల 13 ఉదయం నోవాటెల్ హోటల్లో కేంద్ర మంత్రి గడ్కరీ సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒకటిన్నరకు మీడియాతో మాట్లాడుతారు. సాయంత్రం కంటెయినర్ టెర్మినల్ లో కొత్త క్రేన్లను ప్రారంభిస్తారు. సాయంత్రం నాలుగున్నరకు ఐరన్ ఓర్ హాండ్లింగ్ కాంప్లెక్సును ప్రారంభిస్తారు. అయిదుగంటలకు ఫైర్ స్టేషన్ను ప్రారంభించి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. ఇందులో సబ్బవరం షీలానగర్ పోర్టు కనెక్టివిటీ రోడ్, ఆనందపురం అనకాపల్లి ఆరులైన్ల జాతీయరహదారి నిర్మాణం, పోర్టు నాలుగులైన్ల రోడ్డు ప్రారంభోత్సవం, పోర్టులో నిర్మించిన కొత్త బెర్తుల ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాల అనంతరం మీటింగ్ లో మాట్లాడుతారు. అదే రోజు సాయంత్రం ఆరున్నరకు ఏర్ పోర్టుకు చేరుకుని డిల్లీకి బయలుదేరుతారు.



మీడియా సమావేశంలో పాల్గొన్న విశాఖపట్నం పోర్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు. డిప్యూటీ చైర్మన్ పిఎల్ హరనాథ్, ఎన్‌హెచ్ఎఐ రీజనల్ ఆఫీసర్ అనీల్ దీక్షిత్, ఎన్‌హెచ్ఎఐ పి.డి. శ్రీనివాస్

చదవండి..
చదివించండి
విజయభాను

### కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన లోకేష్



కర్నూల్: కర్నూల్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంత్రి లోకేష్ ప్రకటించారు. 2019 ఎన్నికల్లో ఎంపీగా బుట్టా రేణుక, ఎమ్మెల్యేగా మోహన్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు పర్యటన సందర్భంగా ఆయన అభ్యర్థులను ప్రకటించి సంచలనం రేపారు.

ఇటీవల సీఎం చంద్రబాబు సమక్షంలో బుట్టా రేణుక టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఎంపీగా ఈ మూడున్నరేళ్లలో ఆశించిన అభివృద్ధి చేయలేకపోయానని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు ఆనాడు తొమ్మిదేళ్లలో రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా ప్రగతి పథంలో నడిపించి ప్రపంచ పటంలో గుర్తింపు తెచ్చా రని రేణుక కొనియాడారు. ఆర్థిక కష్టాల్లో ఉన్నా నవ్యాంధ్రను మరింత ప్రగతి పథంలో నడిపి స్తున్నారని తెలిపారు.




LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com